




www.aksharamtelugudaily.com

సుఖ

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 16 ఆగస్టు 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 149 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## స్కిల్స్ యూనివర్సిటీ ఛైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా

### ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్, ఆగస్ట్15(అక్షరం న్యూస్):**
తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ ఛైర్‌పర్సన్‌గా ప్రముఖ పారిశ్రామిక వేత్త, మహీంద్రా గ్రూపు సంస్థల ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా నియమితులయ్యారు.



మిగతా 2లో..

# తెలంగాణకు స్వేచ్ఛ కల్పించాం

- -ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాం
- -ఆరు గ్యారెంటీలను అమలు చేసి చూపాం
- -రుణమాఫీతో రైతన్నల్లో ఆనందం కల్పించాం
- -త్వరలోనే రైతు భరోసా కూడా చేపడతాం
- -సన్న ధాన్యానికి 5వందల బోనస్ ప్రకటించాం
- -అందెశ్రీ జయజయహేను రాష్ట్ర గీతంగా ప్రకటించాం
- -సాంస్కృతిక పునరుజ్జీవానికి నాంది పలికాం
- -అప్పులకుప్పగా చేసిన రాష్ట్రాన్ని సరిదిద్దుతున్నాం
- -అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి..మోయలేని భారం కల్పించం
- -గోల్కొండ కోట వేదికగా సిఎం రేవంత్ స్వాతంత్య్ర సందేశం

**హైదరాబాద్,ఆగస్ట్15(అక్షరం న్యూస్):**

తెలంగాణలో గత పదేళ్లలో కోల్పోయిన స్వేచ్ఛను పునరుద్దరించడంతో పాటు.. ఇచ్చిన హామీలను అమలు చేస్తూ చిత్తశుద్ధితో పాలన సాగిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆరుగ్యారెంటీల్లో భాగంగా రైతులకు రుణమాఫీ చేశామని, అలాగే రైతుభరోసా కూడా త్వరలోనే అందచేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలను అమలు చేయడం కాంగ్రెస్ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. తెలంగాణ సాధించుకొని దశాబ్ద కాలమైనా రాష్ట్ర గీతం లేని పరిస్థితి మొన్నటి వరకు ఉందని సీఎం రేవంత్ అన్నారు. ప్రముఖ ప్రజాకవి అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ...' గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించి ఆ లోటును భర్తీ చేశామని, తద్వారా సాంస్కృతిక పునరుజ్జీవనానికి నాంది పలికామని వ్యాఖ్యానించారు. నేటి స్వేచ్ఛ, స్వాతంత్యాలు ఎందరో మహనీయుల త్యాగ ఫలం అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

మిగతా 2లో..




# ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా భారత్

- -తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా మారాలి
- -ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత్ ఎదగాలి
- -ప్రపంచం ఎదుగుదలలో భారత్‌ది ప్రత్యేక పాత్ర
- -వికసిత్ భారత్ 2047' నినాదం.. 140 కోట్ల మంది ప్రజల కల
- -వోకల్ ఫర్ లోకల్ అనేది ప్రభుత్వ వ్యూహం
- -దేశాభివృద్ధికి నూతన ఆర్థిక విధానాలు అమలు
- -అన్నిరంగాల్లో ఆధునిక సాంకేతికతకు పెద్దపీట
- -అంతరిక్ష రంగంలో బలమైన శక్తిగా ఎదిగిన భారత్
- -వచ్చే ఐదేళ్లలో 75వేల మెడికల్ సీట్ల పెరుగుదల
- -నూతన నేర చట్టాలతో న్యాయానికే ప్రాధాన్యత
- - మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు
- -ఎర్రకోట వేదికగా దేశ ప్రజలకు ప్రధాని మోడీ సందేశం
- -వరుసగా 11వ సారి జాతీయ పతాకావిష్కరణ



**న్యూఢిల్లీ,ఆగస్ట్15:**
భారత్‌ను ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా మార్చాలని, తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా భారత్‌ను మార్చాలన్నదే లక్ష్యమని ప్రధాని మోడీ అన్నారు.2047 నాటికి వికసిత భారత్ మనందరి లక్ష్యమని తెలిపారు. ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత దేశం ఎదగాలని, దేశాభివృద్ధికి పాలనా సంస్కరణలు అవసరమని, అలాగే న్యాయ వ్యవస్థలో సంస్కరణలు అవసరమని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. అంతరిక్షంలో భారత్ స్పేస్ స్టేషన్ త్వరలో సాకారం కావాలన్నారు. మనం అనుకుంటే 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని,

మిగతా 2లో..



# బస్సుల్లో మహిళల బ్రేక్ డ్యాన్స్ వ్యాఖ్యలు

### కెటిఆర్ వ్యాఖ్యలపై మహిళా కమిషన్ సుమోటో కేసు

2లో..



# సీతారామ ప్రాజెక్ట్ జాతికి అంకితం

- సీతారామ ప్రాజెక్టు పైలాన్‌ను ఆవిష్కరణ
- బాగోతం బయటపడుతుందనే డిపిఆర్ ఇవ్వలేదు
- ఖమ్మం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే సీతారామ ప్రాజెక్ట్
- పదేళ్లు అధికారంలో ఉన్నా కెసిఆర్ ఖమ్మంను పట్టించుకోలేదు
- సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవంతో సిఎం రేవంత్ రెడ్డి

**భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్ట్15(అక్షరం న్యూస్):**
సీతారామ ప్రాజెక్ట్‌పై మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు బోగస్ మాటలు చెబుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూసుగూడెంలోని సీతారామ ప్రాజెక్టుని మంత్రుల సమక్షంలో ఆయన ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అనంతరం సీతారామ ప్రాజెక్టు పైలాన్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. తొలి పంప్‌హౌస్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ములకలపల్లి మండలం కమలాపురంలో మూడో పంప్ హౌస్‌ను మంత్రి భట్టి విక్రమార్క స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. పదేళ్లు అధికారంలో ఉండి కేసీఆర్, హరీశ్‌రావు సీతారామ ప్రాజెక్టు డీపీఆరే ఇవ్వలేదని..

మిగతా 2లో..



# ఔటర్ రింగ్‌రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం

### రెండు వాహనాలు ఢీకొని ఐదురుగు దుర్మరణం

2లో..



# రాజ్యసభకు తెలంగాణేతర వ్యక్తిని ఎలా పంపిస్తారు

### తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టారు

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేతలు

2లో..




# మణిపూర్‌లో అసాధారణ పరిస్థితులు

### అక్కడ పర్యటించి నిజాలు తెలుసుకోండి -ప్రధాని మోడీకి రాహుల్ వినతి

**న్యూఢిల్లీ,ఆగస్ట్15:**
జాతుల మధ్య హింస కారణంగా ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో అసాధారణ పరిస్థితులు నెలకొన్నాయని.. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో పర్యటించాలని ప్రధాని నరేంద్ర మోదీకి లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో

మిగతా 2లో..



# ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా భారత్

'వికసిత్ భారత్ 2047' నినాదం.. 140 కోట్ల మంది ప్రజల కలల తీర్మానమని అన్నారు. దళితులు, పీడితులు, ఆదివాసీలు గౌరవంగా బతకాలని, వోకల్ ఫర్ లోకల్ అనేది ప్రభుత్వ వ్యూహమని, వోకల్ ఫర్ లోకల్ నినాదం ఆర్థిక వ్యవస్థలో మార్పు తెచ్చిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 78వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట లో స్వాతంత్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రకోటపై జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.. భారీ సంస్కరణలు తెచ్చేందుకు ప్రభుత్వం సంకల్పం తీసుకుందని, దేశాభివృద్ధికి నూతన ఆర్థిక విధానాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఉపాధి కల్పనలో గణనీయమైన ప్రగతి సాధించామని, యువతకు నూతన ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అన్నిరంగాల్లో ఆధునిక సాంకేతికతకు పెద్దపీట వేస్తామని, భారత్ త్వరలోనే ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భావిస్తుందన్నారు. స్వయం సహాయక రంగాలకు ఇప్పటి వరకు రూ.9 లక్షల కోట్ల రుణాలు ఇచ్చామని, కోటి మంది మహిళలను లక్షాధికారులుగా మారుస్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. వికసిత్ భారత్ థీమ్ తో హర్ ఘర్ తిరంగా పేరుతో ఘనంగా స్వాతంత్య వేడుకలు జరుగుతున్నాయని అన్నారు. దేశం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుందామని, దేశం కోసం జీవితాలనే పణంగా పెట్టిన మహనీయులు ఎందరో ఉన్నారని, భారత ప్రస్థానం ప్రపంచానికే స్ఫూర్తిదాయకమని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ప్రాణాలర్పించిన మహనీయులకు దేశం రుణపడి ఉందని, శతాబ్దాల తరబడి దేశం బానిసత్వంలో మగ్గిందని, స్వాతంత్ర్యం కోసం ఆనాడు 40 కోట్ల మంది ప్రజలు పోరాడారని, ఇప్పుడు మన దేశ జనాభా 140 కోట్లకు చేరిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 140 కోట్ల మంది ప్రజల కలలను సాకారం చేయాలని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని అన్నారు. కొన్నేళ్లుగా విపత్తులు దేశాన్ని ఇబ్బందిపెట్టాయని.. ఈ సందర్భంగా విపత్తు బాధిత కుటుంబాలకు మోదీ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సర్జికల్ స్ట్రైక్స్‌ను దేశ ప్రజలు సగర్వంగా స్మరించుకుంటున్నారని, అభివృద్ధి బ్లూ ప్రింట్‌గా సంస్కరణలు తీసుకొస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. 'నేషన్ ఫస్ట్.. రాష్ట్ర హిత్ సుప్రీం' సంకల్పంతో ముందుకెళ్తున్నామని, బ్యాంకింగ్ రంగంలో ఎన్నో సంస్కరణలు అమలుచేశామని చెప్పారు. భారత్ బ్యాంకింగ్ వ్యవస్థ ప్రపంచంలోనే బలమైందని అన్నారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా 15 కోట్ల మందికి లబ్ది చేకూరుతుందని, భారత్‌లో చిరు ధాన్యాలు ప్రపంచంలో అందరికీ చేరాలని మోదీ ఆకాంక్షించారు.

అంతరిక్ష రంగంలో భారత్ బలమైన శక్తిగా ఎదిగిందని, వందల కొద్దీ స్టార్టప్‌లు వచ్చాయని, ప్రైవేట్ ఉపగ్రహాలు, రాకెట్లు ప్రయోగిస్తున్నారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మరో 10 కోట్ల మంది మహిళలు.. కొత్తగా స్వయం సహాయక సంఘాల్లో చేరారన్నారు. మౌలిక సదుపాయాల్లో పెను మార్పులు తీసుకొచ్చా మని, దేశ హితమే ప్రథమ ప్రాధాన్యమని ఆయన అన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని, మన కలలు సాకారమయ్యే రోజు ఎంతో దూరంలో లేదన్నారు. నూతన నేర చట్టాల్లో శిక్షల కంటే న్యాయానికే ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వ ప్రమేయం అతితక్కువగా ఉండేలా పౌర సేవలు ఉంటాయని, ఎగుమతుల్లో పురోగతితో ప్రపంచ ప్రగతిలో భారత్ పాత్ర పెరిగిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. జీవన సౌలభ్యమే లక్ష్యంగా ప్రభుత్వ సేవలు అందాలని, ఒకప్పుడు సెల్‌ఫోన్లు దిగమతి చేసుకునే వాళ్లమని, ఇప్పుడు భారత్‌లోనే తయారు చేసుకుంటున్నామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. వైద్య విద్య కోసం లక్షలు ఖర్చుచేసి విదేశాలకు వెళ్తున్నారని, విద్య కోసం విదేశాలకు వెళ్లే దుస్థితిని తప్పిస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఐదేళ్లలో 75వేల మెడికల్ సీట్లు రాబోతున్నాయని తెలిపారు. చంద్రయాన్ ప్రయోగం యువతలో శాస్త్రీయ ఆసక్తిని పెంచిందని, ప్రపంచానికి సేంద్రీయ ఆహారం అందించే స్థాయికి మన రైతులు చేరాలని ప్రధాని ఆకాంక్షించారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మోదీ స్పష్టం చేశారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే.. భయపడే పరిస్థితి తీసుకొస్తామన్నారు. ఇండియా 5ఉతోనే ఆగదని.. 6ఉపైనా అధ్యయనం కొనసాగుతోందని తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా భారత్‌ను తయారుచేస్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# సీతారామ ప్రాజెక్ట్ జాతికి అంకితం

కమిషన్ల బాగోతం బయటపడుతుందనే అలా చేయలేదని రేవంత్ ఆరోపించారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడే ఖమ్మం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే సీతారామ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని సీఎం అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు నిధుల కోసం ఒత్తిడి చేస్తే నేను మిగతా జిల్లాల గురించి కూడా ఆలోచిస్తున్నా. ఎన్ని ఒత్తిళ్లు ఉన్నా నిధుల కేటాయింపులో ఖమ్మం జిల్లాకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నాం. కేసీఆర్ పది సంవత్సరాలు అధికారంలో ఉండి రూ.లక్షా 80 వేల కోట్లు ఖర్చు పెట్టి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు నీళ్ళు ఇవ్వలేదు. కేసీఆర్, హరీష్ బోగస్ మాటలు చెబుతారు గనుక ఆ పార్టీ నేతలు నీళ్ళ కోసం ఆందోళన చేయలేదు. నాగార్జున సాగర్ నీళ్ళు రాకపోయినా గోదావరి జలాలతో సాగర్ ఆయకట్టు కోసం వైరా లింక్ కెనాల్ చేపట్టాం. లింక్ కెనాల్ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వెంటపడి చేపించామని అన్నారు. మంత్రి తుమ్మలపై నమ్మకంతో నష్ట పరిహారం ఇవ్వక పోయినా లింక్ కెనాల్‌కు రైతులు భూములు ఇచ్చారు. హరీష్ రావు దూలంలాగా పెరిగారు కానీ బుద్ధి పెరగలేదు. రీ డిజైన్ పేరుతో ప్రాజెక్ట్ అంచనాలు పెంచారు. కమిషన్ల కోసం పంప్ మోటార్లు పెట్టారు. నాలుగేళ్లుగా పంప్ హౌస్ కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదు. ఆరు నెలలు రేయింబవళ్లు కష్టపడి పంప్ హౌస్‌లో నీరు పారేలా చేశాం. కృష్ణా జలాలు రాక పోయినా ఖమ్మం జిల్లాకు గోదావరి నీళ్ళు అందే అవకాశం ఉంది. పొరుగున ఉన్న నల్గొండ జిల్లాతో నీటి పంచాయితీ లేకుండా గోదావరి నీళ్లతో ఖమ్మం జిల్లాలో ఆయకట్టుకు నీరు అందిస్తాం. హరీశ్ అభినందించక పోయినా ఫర్వాలేదు కానీ అవమానించేలా మాట్లాడొద్దు. రానున్న రోజుల్లో 80 శాతం పూర్తయిన ప్రాజెక్టులను మొదటి దశ ప్రాధాన్యంగా పూర్తి చేస్తాం' అని రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తి కట్టడానికి కొత్త అప్పులు తేవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు సీఎం రేవంత్. ఖమ్మం జిల్లాకు ప్రాధాన్యత ఇచ్చి ప్రాజెక్టులు పూర్తి చేశామన్నారు. బీఆర్ఎస్ నేతలు నాలుగేళ్లుగా సీతారామ ప్రాజెక్ట్ పంపులను ఆన్ చేయలేదన్నారు. తాము నీళ్లు చల్లుకోలేదు..గోదావరి తల్లి తమ మీద నీళ్లు చల్లిందన్నారు. నల్గొండ జిల్లాలోనూ అనేక ప్రాజెక్టులు అసంపూర్తిగా ఉన్నాయని చెప్పారు రేవంత్. పాలమూరు జిల్లాలోనూ పరిస్థితులు అలాగే ఉన్నాయని చెప్పారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను కేసీఆర్ కుటుంబం విధ్వంసం చేసిందన్నారు. 1500 కోట్లతో పూర్తి కావాల్సిన ఇందిరా సాగర్ ప్రాజెక్టును ..18వేల కోట్ల అంచనాకు పెంచారని చెప్పారు సీఎం రేవంత్. రూ. 7500 కోట్లు ఖర్చు చేసి చుక్కనీరు గుంట భూమికి ఇవ్వలేదని ద్వజమెత్తారు. తమ మంత్రుల మధ్య ఎంతో పోటీ ఉందని.. అందుకే గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు పారించాలనే ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ప్రాజెక్టులను నాలుగు భాగాలుగా విభజించామన్నారు. 80 శాతం పెరిగి ..60శాతం, 4 శాతం,20 శాతం ప్రణాళిక ప్రకారం ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తామన్నారు. గోదావరినీటిని కృష్ణా పరివాహక ప్రాంతాలకు తరలించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చేతులు మీదుగా సీతారామ ప్రాజెక్ట్ 3వ పంప్ హౌస్ ను గురువారం ప్రారంభించారు. అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి.. ఉపముఖ్యమంత్రి భట్టిని ఆహ్వానించారు.ఆయన ప్రత్యేక పూజలు చేసి పంపి హౌస్‌ని ప్రారంభించారు. ములకలపల్లి మండలం కమలాపురం దగ్గర మధ్యాహ్నం 12 గంటలకు

సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ 3 ని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క చేతులు మీదుగా ప్రారంభించారు. కాగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్ట్ పూసుగూడెం దగ్గర రెండవ పంప్ హౌస్ ను ఈరోజు ప్రారంభించారు.సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాకు త్వరగా నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యేలు రేగా కాంతారావు, హరిప్రియ నాయక్ నిరసనకు దిగారు. దీంతో వారిని పోలీసులు ముందుగానే అరెస్ట్ చేశారు. ఈ పథకం కింద 3.29 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు, 3.45 లక్షల ఎకరాల స్థిరీకరణ ఆయకట్టుకు నీరివ్వాలన్నది లక్ష్యం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జలయజ్ఞం కింద నాలుగు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించేందుకు రాజీవ్‌సాగర్, ఇందిరా సాగర్ ఎత్తిపోతల పథకాలను అప్పటి ప్రభుత్వం చేపట్టింది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత పునరాకృతిలో భాగంగా నిర్మాణంలో ఉన్న రెండు ఎత్తిపోతల పథకాల స్థానంలో 'సీతారామ'కు గత భారాస ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 2016 ఫిబ్రవరి 16న రూ.7,926 కోట్లతో దీనికి పరిపాలనా అనుమతి ఇచ్చింది. 2018లో ఈ అంచనా వ్యయం రూ.13,057.98 కోట్లకు పెరిగింది. ఇప్పటికే చేపట్టిన పనులకు పెరిగిన ధరలు, ఇంకా టెండర్లు పిలవాల్సిన డిస్ట్రిబ్యూటరీ పనులకు కలిపి సుమారు రూ.18,600 కోట్ల వ్యయమవుతుందని అంచనా. ఇప్పటి వరకు రూ.7,919.65 కోట్లు ఖర్చుచేయగా సుమారు మరో రూ.పదివేల కోట్లు వ్యయం చేయాల్సి ఉంటుంది.

# బస్సుల్లో మహిళల బ్రేక్ డ్యాన్స్ వ్యాఖ్యలు

**హైదరాబాద్,ఆగస్ట్15(అక్షరం న్యూస్):**
భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ వ్యాఖ్యలను తెలంగాణ మహిళా కమిషన్ సుమోటోగా తీసుకుంది. మహిళల పట్ల కేటీఆర్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్టు మహిళా కమిషన్ అభిప్రాయపడింది. తెలంగాణ మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు ఉన్నాయని కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద 'ఎక్స్'లో పోస్టు చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలపై విచారణ జరపాలని మహిళా కమిషన్ ఆదేశించింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంపై కేటీఆర్ తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బస్సుల్లో అల్లం- వెల్లుల్లి, కుట్లు, అల్లికలు చేసుకుంటే తప్పేంటన్న మంత్రి సీతక్క వ్యాఖ్యలపై స్పందించారు. 'బస్సుల్లో కుట్లు, అల్లికలు మేం వద్దనట్లేదు. అవసరమైతే బ్రేక్ డ్యాన్స్‌లు వేసుకున్నా మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. బస్సుల్లో సీట్ల కోసం ప్రయాణికులు తన్నుకుంటున్నారు. ఆర్టీసీ సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. బస్సుల సంఖ్య పెంచాలని కోరుతున్నాం' అని కేటీఆర్ అన్నారు. మరోవైపు, కేటీఆర్ వ్యాఖ్యలపై రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీరాజ్ శాఖమంత్రి సీతక్క మండిపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని కేటీఆర్ జీర్ణించుకోలేక పోతున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా తన పద్ధతి మార్చుకోవాలని సూచించారు. మహిళలపై కేటీఆర్‌కు ఏ మాత్రం గౌరవం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బేషరతుగా మహిళా సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఔటర్ రింగ్‌రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం

**హైదరాబాద్,ఆగస్ట్15(అక్షరం న్యూస్):**
రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద గోల్కొండ ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. తుక్కుగూడ వైపు నుంచి శంషాబాద్ వైపు వెళ్తున్న రెండు కార్లు ఒకదాన్ని మరొకటి ఢీకొని ఐదుగురు మృతిచెందారు. ముందు వెళ్తున తుపాన్ వాహనాన్ని వెనక నుంచి బొలెరో ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. మృతులంతా తుపాన్ వాహనంలో ప్రయాణిస్తున్న వారే. వీరిని వనపర్తి జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. యాదాద్రి దైవ దర్శనానికి వెళ్లి వస్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. అయితే బొలెరో వాహనంలో ప్రయాణిస్తున్న వారంతా యువకులు కాగా వారికి ఎలాంటి గాయాలు కాలేదు. ప్రమాదంలో తుపాన్ డ్రైవర్ తాజ్, వరాలు, దీక్షిత(13) మరో రెండు నెలల చిన్నారి మృతిచెందారు. బొలెరో డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడం వల్లే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. గురువారం సాయంత్రం ఈ ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఔటర్ రింగు రోడ్డుపై తుఫాన్ వాహనాన్ని అతివేగంతో వచ్చిన ఓ కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. దాంతో పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని తీవ్రంగా గాయపడిన 14 మందిని దగ్గరలోని ఆసుపత్రికి తరలించారు. ప్రమాద వివరాలు, మృతుల పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## మణిపూర్‌లో అసాధారణ పరిస్థితులు

సాధారణ పరిస్థితులు తీసుకు వచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పని చేస్తున్నాయనే భావన మణిపూర్ ప్రజల్లో సాధ్యమైనంత త్వరగా తీసుకు రావాలని ప్రధాని మోదీకి ఈ సందర్భంగా రాహుల్ గాంధీ సూచించారు.

ఆగస్ట్ 15వ తేదీ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకులు జరుపుకుంటున్న వేళ.. గురువారం ఎక్స్ వేదికగా ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మణిపూర్ ప్రజలకు సంబంధించిన ఫోటోను ఆయన షేర్ చేశారు. జాతుల మధ్య వైషమ్యాల కారణంగా మణిపూర్ ప్రజలకు ఓదార్పు ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీకి ఈ సందర్భంగా ఆయన సూచించారు.తేడాది మేలో మణిపూర్‌లోని కుకీ, మెయితీ జాతుల మధ్య జరిగిన ఘర్షణలో దాదాపు 200 మందికిపైగా మరణించారు. ఈ ఘర్షణ చోటు చేసుకున్న నాటి నుంచి ఆ రాష్ట్రంలో రాహుల్ గాంధీ మూడు సార్లు పర్యటించారు. జులైలో సైతం రాహుల్ గాంధీ పర్యటించారు. ఈ సందర్భంగా ఇంఫాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ చాలా కాలం క్రితం మణిపూర్‌లో పర్యటించారన్నారు.యన మరోసారి ఈ రాష్ట్రంలో పర్యటించి.. మణిపూర్‌లో ఏం జరిగిందో తెలుసుకోవాలన్నారు. మణిపూర్ ప్రజలే కాదు.. దేశ ప్రజలంతా ఆ రాష్ట్రంలో ప్రధాని మోదీ పర్యటించాలని కోరుకుంటున్నారని తెలిపారు. అలా పర్యటించడం ద్వారా ఆ రాష్ట్ర ప్రజల భావాలను ప్రధాని మోదీ తెలుసుకుంటారనే భావన వారిలో వ్యక్తమవుతుందని చెప్పారు. మణిపూర్‌లో నెలకొన్న పరిస్థితులను చక్కదిద్దేందుకు కేంద్రానికి కాంగ్రెస్ పార్టీ తన వంతు సహకారం అందిస్తుందని ప్రధాని మోదీకి ఈ సందర్భంగా రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.

# తెలంగాణకు స్వేచ్ఛ కల్పించాం

గోల్కొండ కోటలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రేవంత్ పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలను సీఎం తిలకించారు. అంతకుముందు పరేగడ్ గ్రౌండ్‌లో అమరులకు నివాళి అర్పించారు. మా సిద్ధాంతం గాంధీ సిద్ధాంతం. మా వాదం గాంధేయవాదం. తెలంగాణ రాష్ట్ర పేరును సూచించే సంక్షిప్త అక్షరాల విషయంలో టిఎస్ స్థానంలోటిజిని ప్రభుత్వం పునరుద్ధరించింది. ఇది ప్రజల ఆకాంక్ష. మా ప్రభుత్వం అధికారం చేపట్టేనాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా విధ్వంసమై ఉంది. గత పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అప్పు దాదాపు 10 రెట్లు పెరిగింది. రాష్ట్ర ఆవిర్భావ సమయంలో రూ.75,577 కోట్లుగా ఉన్న అప్పు, గత ఏడాది డిసెంబరు నాటికి దాదాపు రూ.7 లక్షల కోట్లకు చేరింది. దీనిపై శ్వేతపత్రం కూడా విడుదల చేశాం. దయనీయ స్థితిలో ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచేందుకు ఆర్థిక పునరుజ్జీవనం అవసరం అని భావించాం. ఆ దిశగా రాష్ట్ర అప్పులను రీస్ట్రక్చర్ చేయించే ప్రయత్నంలో ఉన్నాం. ఇటీవల అమెరికా పర్యటనలో ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో సమావేశమయ్యాం. తక్కువ వడ్డీలతో రాష్ట్రాభివృద్ధికి అవసరమైన నిధులు సమకూర్చుకునే అంశంపై మా మధ్య సానుకూల చర్చలు జరిగాయని చెప్పడానికి సంతోషిస్తున్నాను. గతంలో మాదిరిగా అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి... రాష్ట్ర ప్రజల నెత్తిన మోయలేని

భారం మోపే పనులు మేం చేయబోం అని స్పష్టం చేశారు. ఆర్థిక అవరోధాలు ఉన్నా ప్రతి ఇంటా సౌభాగ్యాన్ని నింపాలనే మహాసంకల్పంతో రూపొందించిన అభయహస్తం హామీలన్నీ తూ.చ తప్పకుండా అమలు చేసే ప్రయత్నం చేస్తున్నాం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.. పంచవర్ష ప్రణాళికలు రచించి, ఈ దేశానికి వ్యవసాయ, పారిశ్రామిక అభివృద్ధి అన్నవి రెండు కళ్లు అని నమ్మి ఆ దిశగా తొలి అడుగులు వేయించిన దార్శనికుడు పండిట్ నెహ్రూ, ఆయన ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టులను మనం ఈ రోజు ఆధునిక దేవాలయాలుగా పిలుచు కుంటున్నాం. ఈ దేశంలో కోట్లాది ఎకరాలు పంటలతో పచ్చతోరణాన్ని కట్టుకున్నాయంటే దానికి కారణం నెహ్రూ ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టులే. నాగార్జున సాగర్, శ్రీశైలం, భాక్రానంగల్, శ్రీరాంసాగర్ లాంటి ప్రాజెక్టులు నెహ్రూ ప్రారంభిస్తే... ఆ తర్వాత వాటిని పూర్తి చేసి, కోట్లాది మంది రైతుల పొలాలకు సాగు జలాలు పారించిన ఘనత స్వర్గీయ ఇందిరాగాంధీకి దక్కుతుంది. అంతేకాదు, పారిశ్రామికంగా బిహెచ్ఇఎల్, ఇసిఐఎల్, ఐడిపిఎల్, మిథాని వంటి ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థలు ఆ స్వర్ణయుగంలో నెలకొల్పబడినవే. హరిత విప్లవం, శ్వేత విప్లవం, నీలి విప్లవం చేపట్టి అన్నిరంగాల సమగ్రాభివృద్ధికి కృషిచేసిన ఘనత నాటి ప్రభుత్వాలది. బడా పారిశ్రామిక వేత్తలకు మాత్రమే తెలిసిన బ్యాంకింగ్ వ్యవస్థను జాతీయీకరణతో గ్రామీణ ప్రజల చెంతకు చేర్చిన ఘనత, ప్రతి పౌరుడుకి బ్యాంకును అందుబాటులోకి తెచ్చిన గొప్పతనం ఆ నాటి దార్శనికుల వల్లనే జరిగింది.1947 వరకూ ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకున్న మనదేశం, ఈ నాడు ప్రపంచంలో ఆహారధాన్యాలను అత్యధికంగా ఉత్పత్తి చేస్తున్న దేశాలలో ఒకటిగా ఎదగడానికి కారణం స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ ప్రవేశ పెట్టిన హరిత విప్లవమే. ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం ప్రజల సామాజిక, ఆర్థిక పునరుజ్జీవనానికి గీటురాయిగా మారింది. స్వర్గీయ రాజీవ్ గాంధీ ప్రధానిగా దేశం టెలికమ్యూనికేషన్స్ రంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారు. అంతరిక్ష, అణుశక్తి కార్యక్రమాల్లో స్వదేశీ పరిజ్ఞానాన్ని వినియోగించే అతికొద్ది దేశాల సరసన భారతదేశాన్ని ఆనాడే నిలుపగలిగారు' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచ చరిత్రలోనే అహింసనే ఆయుధంగా మలిచి చేసిన మహా సంగ్రామం మన స్వాతంత్య్ర పోరాటమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వరంగల్ డిక్లరేషన్ అమలులో భాగంగా రుణమాఫీ చేస్తున్నాం. రుణమాఫీ అసాధ్యమని కొందరు వక్రభాష్యం చెప్పారు. రూ.2 లక్షల వరకు అమలు చేసి చూపిస్తున్నాం. సాంకేతిక కారణాలతో కొందరికి రుణమాఫీ కావడం లేదు. అలాంటి వారిని గుర్తించి అందజేస్తాం. కలెక్టరేట్లలో కౌంటర్లు ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తాం. ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో రెండు ఇప్పటికే అమలు చేశాం. ఆరోగ్యశ్రీ పథకానికి పూర్వ వైభవం తెచ్చాం. దీని పరిమితిని రూ.10 లక్షలకు పెంచాం. ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునికీకరణకు కట్టుబడి ఉన్నాం. అర్హులైన అందరికీ రైతు భరోసా అందిస్తాం. గత ప్రభుత్వం అనర్హులకు రైతుబంధు ఇచ్చింది. త్వరలో రైతు భరోసా పథకాన్ని ప్రారంభించబోతున్నాం. సన్నరకం వరి సాగును ప్రోత్సహించేందుకు రూ.500 బోనస్ చెల్లిస్తాం. దీని కోసం 33 రకాల వరి ధాన్యాలను గుర్తించాం. పెండింగ్ ధరణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించాం. భూ సమస్యల పరిష్కారానికి సమగ్ర చట్టం తీసుకురావాలని భావిస్తున్నాం. డ్రగ్స్ నియంత్రణకు కఠిన నిర్ణయాలు తీసుకున్నాం. టీ-న్యాబ్‌ను బలోపేతం చేశాం. సైబర్ మోసాలు, నేరాల బారిన పడిన వారికి సహాయం కోసం 1930 నంబర్ ఏర్పాటు చేశాం. త్వరలో విద్యా కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. అంగన్వాడీలను ప్రీప్రైమరీ స్కూళ్లుగా మార్చబోతున్నాం. ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లను నిర్మిస్తాం. ఇటీవలే స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేశాం. ఇది విప్లవాత్మక మార్పులకు

మలుపు కాబోతోంది. స్కిల్ వర్సిటీకి ఆనంద్ మహీంద్రాను ఛైర్మన్‌గా నియమించాం. తెలంగాణను ప్రపంచానికి ముఖద్వారంగా మార్చాలి. రాష్ట్ర బ్రాండ్‌ను విశ్వవేదికపై సగర్వంగా చాటాలి. ఇటీవల పెట్టుబడుల సాధన కోసం అమెరికాలో పర్యటించాం. దిగ్గజ సంస్థల అధినేతలు, ప్రతినిధులతో భేటీ అయ్యాం. ఫ్యూచర్ స్టేట్‌గా తెలంగాణను వారికి పరిచయం చేశాం. మరోవైపు హైదరాబాద్ నగరాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించడానికి హైడ్రా ఏర్పాటు చేసుకున్నాం.' అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

పాలకులు తప్పు చేస్తే నిలదీసే స్వేచ్ఛ తెలంగాణలో ఉందన్నారు. పరిపాలనలో లోటుపాట్లు ఉంటే సూచనలు, సలహాలు స్వీకరించే సౌలభ్యం కల్పించామని తెలిపారు. ప్రతి నిర్ణయంలో ప్రజాహితాన్ని చూస్తున్నామని... లోతైన సమీక్షలతో మంచి చెడులను విశ్లేషించామన్నారు. మెజారిటీ వర్గాల ప్రయోజనాలే ప్రామాణికంగా పాలన చేస్తున్నామని.. ఇంతటి వ్యవస్థలో లోటు పాట్లు ఉండొచ్చని... మా నిర్ణయాలలో తప్పు జరిగితే సరిదిద్దుకుంటున్నామన్నారు. ఎవరైనా తప్పుడు ఆరోపణలు చేసినప్పటికీ సంయమనం పాటిస్తున్నామని తెలిపారు. ఇది ప్రజాస్వామ్యం అన్న స్పృహ, స్ఫూర్తితో పాలన చేస్తున్నామన్నారు. తాము అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామన్నామని దాన్ని అక్షరాలా అమలు చేస్తున్నామని తెలిపారు రేవంత్ రెడ్డి. ఇచ్చిన మాట ప్రకారం ప్రజాపాలన సాగిస్తున్నామని... ప్రజలందరికీ సామాజిక న్యాయం, సమానావకాశాలు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. అమరుల ఆశయాలు, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా సాంస్కృతిక పునరుజ్జీవనం, ఆర్థిక పునరుజ్జీవనానికి సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రముఖ ప్రజాకవి అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ...' గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించి తెలంగాణ సాధించుకొని దశాబ్ద కాలమైనా రాష్ట్ర గీతం లేని పరిస్థితిని భర్తీ చేశామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో విస్తృత వైద్యసేవలు అందించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి ప్రత్యేక డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డు జారీచేసే చేస్తామని తెలిపారు. పౌరుల ఆరోగ్య సంబంధిత సమాచారం ఒకే చోట అందుబాటులో ఉంటే సులభంగా రోగనిర్ధారణ, సత్వర చికిత్సకు వీలుంటుందనే ఈ ఆలోచన చేశామన్నారు. 2014లో కాంగ్రెస్ అధికారం కోల్పోయే నాటికి గ్యాస్ ధర 410 రూపాయలు ఉంటే..నేడు అది 1200లకు చేరిందన్నారు. అందుకే తిరిగి దాన్ని 500 రూపాయలకే ఇవ్వాలన్న సంకల్పంతో మహాలక్ష్మి పథకం ఫిబ్రవరి 27న ప్రారంభించామన్నారు. 40 లక్షల మంది లబ్దిదారులతో మొదలైన ఈ పథకం నేడు 43 లక్షల మందికి చేరిందన్నారు. పేదలకు విద్యుత్ బిల్లుల భారం తగ్గించాలన్న భావనతో గృహజ్యోతి పథకం అమలు చేస్తున్నామన్నారు. 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వాడే ప్రతి ఇంటికి ఉచిత వెలుగులు పంచుతున్నామని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ప్రస్తుతం 47 లక్షల 13 వేల 112 మంది లబ్ది పొందుతున్నారని తెలిపారు. వ్యవసాయరంగం అత్యంత ప్రాధాన్యత అంశంగా తమ ప్రభుత్వం ఉందన్నారు. అందుకే డ్జెట్‌లో 72,659 కోట్ల రూపాయలు కేటాయించామని గుర్తు చేశారు. రుణ భారంతో ఇబ్బంది పడ్డ రైతన్నలు తల ఎత్తుకొని దర్జాగా తిరిగే రోజులు వచ్చాయని పేర్కొన్నారు. రైతు భరోసా పథకాన్ని సక్రమంగా అమలు చేయాలన్న లక్ష్యంతో విధివిధానాలు రూపొందిస్తోందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉపసంఘం రాష్ట్రంలో పర్యటించి రైతులు, రైతు సంఘాలు, రైతు కూలీలు, మేధావుల అభిప్రాయాలు తీసుకొని విధి విధానాలు రూపొందిస్తోందన్నారు. అనంతరం పథకం అమలు చేస్తామని తెలిపారు. వరి సాగు చాలా విస్తారంగా జరుగుతోందన్న రేవంత్ పండిన పంటకు సరైన గిట్టుబాటు ధర రాక రైతులు నష్టపోతున్నారన్నారు. అందుకే సన్నరకం వరి ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు

క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లించాలని నిర్ణయించినట్టు తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధరను కల్పిస్తూ, కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నాం. రైతుల సౌలభ్యం కోసం మొన్నటి రబీ సీజన్‌లో ధాన్యం సేకరణ కేంద్రాల సంఖ్యను 7,178కి పెంచామన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో చెల్లింపులు చేస్తున్నామని వివరించారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నాం. నకిలీ విత్తన అక్రమార్కులను ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేస్తోందన్నారు. కేంద్రం అందిస్తున్న ఫసల్ బీమా యోజన పథకంలో చేరి రైతులకు పంటలబీమా పథకం వర్తింప చేస్తామన్నారు. రైతుల తరపున ప్రభుత్వమే బీమా ప్రీమియాన్ని చెల్లిస్తుందని తెలిపారు. రైతులకు పైసా ఖర్చు లేకుండా పంటలకు పూర్తి భద్రత కలుగుతుందన్నారు. రైతులకు ఆధునిక సాంకేతిక విధానాలు, పంటల దిగుబడికి సంబంధించి శాస్త్రీయ పద్ధతులు తెలియజేయడానికి 'రైతు నేస్తం' కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఉద్యాన పంటల సాగు, ఆయిల్ పామ్ సాగుకి ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు. రైతుల పాలిటశాపంగా మారిన ధరణి సమస్యలపై దృష్టి పెట్టామన్నారు. ధరణి అమలులో అవకతవకలు, లోపభూయిష్ట విధానాల కారణంగా రైతులకు ఎంతో కష్టం కలిగిందన్నారు. ధరణిలో అనేక అవకతవకలు జరిగినట్టుగా గుర్తించామని పేర్కొన్నారు. 'ధరణి సమస్యల పరిష్కారానికి 2024 మార్చి 1 నుంచి 15 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించామన్నారు. ధరణిలో సమస్యల పరిష్కారం, పరిష్కారం చేయలేనివి ఉంటే సదరు దరఖాస్తులను తిరస్కరిస్తే దానికి గల కారణాలను తప్పకుండా నమోదు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వెల్లడించారు. పేద, బడుగు వర్గాల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్లు పేరుతో నూతన గృహనిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించామని ప్రతీ నియోజకవర్గంలో కనీసం 3,500 ఇళ్ళ చొప్పున నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పేదలు ఇళ్ళు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటపై జాతీయ జెండాను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం పోలీసు సిబ్బంది నుంచి గౌరవవందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాజ్యసభకు తెలంగాణేతర వ్యక్తిని ఎలా పంపిస్తారు

**హైదరాబాద్,ఆగస్ట్15(అక్షరం న్యూస్):**
రాజ్యసభకు తెలంగాణేతర వ్యక్తిని ఎంపిక చేయడంపై బిఆర్ఎస్ మండిపడింది. కె.కేశవరావు(కేకే) రాజీనామా చేసిన రాజ్యసభ స్థానానికి కాంగ్రెస్ నాయకుడు అభిషేక్ మను సింఘ్వి పేరు ప్రకటించడంపై బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణేతర వ్యక్తికి

ఎంపీ సీటు కేటాయించడంపై కాంగ్రెస్ అధిష్ఠానంపై బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ నిప్పులు చెరిగారు. తెలంగాణకు చెందిన నేతలు అధిష్ఠానానికి కనిపించడం లేదా అంటూ ధ్వజమెత్తున్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర అస్తిత్వం, ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టిందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. అధిష్ఠానం పెద్దలు తెలంగాణ కాంగ్రెస్ నేతలను కీలుబొమ్మల్లా ఆడిస్తున్నారని ఆయన మండిపడ్డారు. రాజ్యసభ సభ్యత్వానికి కేకే రాజీనామా చేస్తే ఆ పార్టీ తరపున అభ్యర్థిగా నిలబెట్టేందుకు వీహెచ్ సహా బీసీ, ఎస్సీ, మైనార్టీ నాయకులు వారికి కనిపించలేదా అంటూ ప్రశ్నించారు. తెలంగాణ విషయంలో అభిషేక్ సింఘ్వి ఏ రోజూ సానుకూలంగా స్పందించలేదని, అలాంటి వారికి ఎలా సీటు కేటాయిస్తారని వద్దిరాజు ధ్వజమెత్తారు.ఞాష్ట్రంలో అర్హులు లేనట్లు ఢిల్లీ నేతకు రాజ్యసభ సీటు ఇవ్వడం తెలంగాణ ప్రజలను అవమానించడమే అని అన్నారు. సీతారామ ప్రాజెక్టు ప్రారంభించడం సంతోషమని, అయితే మంత్రులు చెప్పినట్లుగా ఏడెనిమిది నెలల్లో దాన్ని పూర్తి చేయడం సాధ్యం కాదన్నారు. ప్రాజెక్టులకు కాంగ్రెస్ నేతలు స్విచ్ ఆన్ చేయడం హర్షించదగ్గ విషయమని, అయితే అదే పనిగా గత పాలకులను అవమానపరచడం సరికాదని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ తేవడం వల్లే రేవంత్ రెడ్డి సీఎం, కిషన్ రెడ్డి కేంద్ర మంత్రి అయ్యారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సీఎంగా ఉన్నప్పుడు ఇతర రాష్ట్రాల వారికి రాజ్యసభ సీటు కేటాయించాలంటూ కేసీఆర్‌పై పెద్దస్థాయిలో ఒత్తిళ్లు వచ్చాయని, అయినా ఆయన లెక్క చేయకుండా రాష్ట్ర నేతలకే ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ వ్యతిరేకులకు కాంగ్రెస్ పదవులు ఇవ్వడం చాలా బాధ కలిగిస్తోందని మాజీ మంత్రి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ పదవులు అన్నీ తెలంగాణేతరులకే ఇచ్చారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధిక సంఖ్యలో ఉన్న బీసీ నేతలకు అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర నేతలు లేదా తెలంగాణకు అనుకూలంగా ఉన్న వారికే సీట్లు కేటాయించాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హితవుపలికారు.

## స్కిల్స్ యూనివర్సిటీ ఛైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా

ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆటోమొబైల్, ఏయిరోస్పేస్, డిఫెన్స్, ఎనర్జీ, ఐటీ వంటి ప్రముఖ రంగాల్లో మహీంద్రా గ్రూపు సంస్థలకు ఆయన ఛైర్మన్‌గా ఉన్నారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో స్కిల్స్ ఇండియా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తూ ఇటీవలే అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందింది. దీని ఏర్పాటు కోసం ఆగస్టు ఒకటో తేదీన రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేట బేగరికంచెలో సీఎం రేవంత్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. అలాగే ముఖ్యమంత్రి ఇటీవలి కాలంలోనే ఆనంద్ మహీంద్రాతో సమావేశమై స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు, లక్ష్యాలను వివరించి దానికి ఛైర్ పర్సన్ గా కొనసాగాలను కోరారు. ఈ విషయాన్ని విదేశీ పర్యటనలో న్యూయార్క్ లోని ఎన్నారైలతో భేటీలో భాగంగా.. కొత్త స్కిల్ యూనివర్సిటీ ఛైర్మన్ గా ఉండటానికి ఆనంద్ మహీంద్ర సానుకూలంగా స్పందించారని, కొద్ది రోజుల్లో ఆయన స్కిల్స్ యూనివర్సిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఛైర్ పర్సన్ గా ఆయన పేరును ఖరారు చేస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ఏడాది పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొంది.

# గోదావరిఖని యువకుని వినూత్న ఆవిష్కరణకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లో ప్రశంస పత్రం అందజేత.

**జ్యోతి నగర్ ఆగస్టు 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



స్థానిక రామగుండం కార్పొరేషన్, ఎన్టీపీసీ పట్టణానికి చెందిన గోలివాడ ప్రదీప్ కుమార్ గంగపుత్ర
వేస్ట్ ఆయిల్ తో పని చేసే స్టౌవ్ ని రూ.300ఖర్చుతో తయారు చేసి అబ్బుర పరచాడు.సమస్య ఎక్కడ ఉంటే అక్కడ అద్భుతమైన ఆవిష్కరణ ఉంటుంది. విద్యుత్ ఖర్చుల భారం కాకుండా... చెట్లను నరికి కాల్చకుండా... వేస్ట్ ఆయిల్ తో స్టవ్ ను ఉపయోగించే వినూత్నమైన ఐడియాను... పెద్దపల్లి జిల్లా రామగుండం ఎన్టీపీసీలోని అన్నపూర్ణ కాలనీకి చెందిన గోలివాడ ప్రదీప్ కుమార్ ఆవిష్కరించారు.
రూ.300లతో వేస్ట్ ఆయిల్ స్టవ్ తయారీ..కేవలం రూ.300లతో వేస్ట్ ఆయిల్ స్టౌవ్ ను తయారు చేసిన ప్రదీప్ కుమార్ ను పలువురు అభినందిస్తున్నారు. చలికాలంలో వేడినీటితో స్నానం చేయడానికి అందరూ విద్యుత్ తో ఉపయోగించే వాటర్ హీటర్, గీజర్ వాడుతుంటారు. విద్యుత్ బిల్లులకు భయపడి ఇంకొందరు కట్టెలు, బొగ్గుతో ఉపయోగించే బాయిలర్లు వాడుతుంటారు. వీటికి చెక్ పెట్టడానికి తక్కువ ఖర్చులో అందరూ సులువుగా ఉపయోగించుకునేలా ప్రదీప్ కుమార్ తయారు చేసిన వేస్ట్ ఆయిల్ స్టౌవ్ ఆవిష్కరణ ఆలోచింపజేస్తుంది. వాహనాల్లో వాడి తొలగించిన వేస్ట్ ఆయిల్ ను ఈ స్టౌవ్ కోసం ఉపయోగించి... ఎంచక్కా స్టౌవ్ పై నీళ్లను సలసల మసిలేలా వేడి చేశాడు.స్టౌవ్ తయారీకి ఉపయోగించిన వస్తువులు.- వేస్ట్ ఆయిల్ స్టౌవ్ ఆవిష్కరణకు కేవలం రూ.300లు మాత్రమే వెచ్చించినట్టు ప్రదీప్ కుమార్ తెలిపారు. రూ.50లు విలువగల ఒక స్టీల్ మగ్, రూ.60లతో స్టీల్ పైప్, రూ.140లతో బ్లోయర్, రు.20లతో సిమెంట్, రూ.30లతో స్టౌవ్ స్టాండ్ కొనుగోలు చేసి, వాటితో స్టవ్ తయారు చేసినట్లు ప్రదీప్ వివరించారు. వాహనాల్లోంచి తీసేసిన పాత



ఆయిల్ ను ఉపయోగించి స్టౌవ్ వెలిగించాడు. అచ్చం గ్యాస్ స్టౌవ్ మాదిరిగానే.. వేస్ట్ ఆయిల్ స్టౌవ్ భగభగ మంటలు వచ్చాయి. ఈ స్టవ్ పై కొప్పరి లాంటి పాత్రలో నీళ్లు పోసి స్టౌవ్ పై పెట్టి వేడి చేసి చూపించాడు. తక్కువ సమయంలోనే నీళ్లు సలసల కాగడం విశేషం.
తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ %ూ×జ%, ఇంటింటా ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా సరికొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, ఆవిష్కర్తలను వెలికితీసి వారికి ప్రోత్సాహం అందించే విధంగా విభిన్న కార్యక్రమాలను నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ లో ఈరోజు రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ నేరెళ్ళ శారదా గౌడ్ చేతుల మీదుగా గోలివాడ ప్రదీప్ కుమార్ గంగపుత్ర కు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఐఏఎస్ సమక్షంలో ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

# బిజేపి పార్టీ ఆద్వర్యంలో ఘనంగా 78వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు....

**జెండా ఆవిష్కరణ చేసిన రామగుండం బిజేపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి**



జ్యోతి నగర్ ఆగస్టు 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
స్వాంతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం గోధావరిఖని ప్రధాన చౌరస్తాలో రామగుండం బిజేపి పార్టీ ఆద్వర్యంలో స్వాతంత్రదినోత్సవ వేడుకలని ఘనంగా నిర్వహించారు..బిజేపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి జాతీయ జేండాని ఎగురవేశారు.చౌరస్తాలో బీజేపి నాయకులు, కార్యకర్తలు జాతీయజెండాలని ప్రదర్శించిన తీరు దేశభక్తిని చాటి, అందరినీ ఆకట్టుకుంది....ఈ సంధర్బంగా సంధ్యారాణి మాట్లాడుతూ ..భారత స్వాతంత్ర్య దినోత్సవం, ఆగస్ట్ 15న జరుపుకునేదని, కేవలం చారిత్రక ప్రాముఖ్యత కలిగిన రోజు మాత్రమే కాకుండా, దేశం యొక్క అస్తిత్వాన్ని నిర్మించడానికి...ఎందరో మహనీయులు చేసిన త్యాగాలు మరియు పోరాటాల యొక్క భావోద్వేగపూరిత జ్ఞాపకం అన్నారు.ప్రతి సంవత్సరం త్రివర్ణ పతాకం ఎగురవేయడంతో, కోటానుకోట్లు మనసుల్లో భావోద్వేగాలు ఉప్పొంగుతాయని, స్వయం పాలన, శృంఖలాలను తెంచేందుకు పోరాడిన రక్తం, చెమట, పోరాటం కన్నీళ్ళను గుర్తు చేస్తుంది అని అన్నారు...స్వాతంత్ర్యానికి జరిపిన ప్రయాణం చాలా సుదీర్ఘమైనది మరియు కఠినమైనదని, ఒక స్వతంత్ర భారతాన్ని కలగన్న ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు పట్టుదలతో ఒక్క తాటి మీదకి వచ్చి.. మహాత్మ గాంధీ యొక్క హింసారహిత నిరసన నుండి భగత్ సింగ్ యొక్క నిప్పు కనికలు చిందే తిరుగుబాటు వరకు, ప్రతి ఒక్కరు దేశ కాంక్ష స్ఫూర్తికి తోడ్పడ్డారని తెలిపారు...స్వాతంత్ర్య దినోత్సవం అంటే, కేవలం గతాన్ని స్మరించుకోవడం మాత్రమే





కాదని భవిష్యత్తును నిర్మించుకోవడం అని తెలిపారు.మనం స్వేచ్ఛలో బతకడానికి ఇచ్చిన స్వతంత్ర స్వేచ్ఛను మన తర్వాతి తరాలకు అందించి, సంరక్షించే బాధ్యత గురించి గుర్తుచేసే భావోద్వేగపూరిత రోజు అని అన్నారు....ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేరుగు హన్మంత్ గౌడ్ ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగాండ్ల ధర్మపురి ,చెన్నూర్ అసెంబ్లీ ప్రభారీ ,క్యాతం వెంకటరమణ
సీనియర్ నాయకులుకోమల మహేష్ ,పిడుగు కృష్ణ,కొండపర్తి సంజీవ్ మండల అధ్యక్షులు కోడూరు రమేష్,గుండబోయిన భూమయ్య,గోపాగోని నవీన్ గౌడ్,మరియు బీజేపీ నాయకులు
మచ్చ విశ్వస్,చిలుక శంకర్,ఐత పవన్, మేరుగు శ్రీనివాస్, ప్రవీణ్, కుర్రే రాజేందర్, కన్నూరు భాస్కర్,రాకేష్,గంగరాజు,జనగామ సాగర్,మామిడి వీరేశం, కొమ్మాల స్వామి, ఆకాష్ గౌడ్, అపర్ణ, పద్మ, దాసరి ఉషాలు,అంకార్ భరత్, బియ్యల మహేందర్, మామిడి వీరేశం,భాషబోయిన వాసు, అందె రాజ్ కుమార్, చెన్నూరు రమేష్, విశ్వనాథ్, చింటూ,తదితరులు పాల్గొన్నారు...

# ఎంతో మంది త్యాగల ఫలితమే నేటి స్వాతంత్ర దినోత్సవం

**మునిసిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి**





**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 15 అక్షరం న్యూస్**

ఎంతోమంది త్యాగమూర్తుల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి అన్నారు గురువారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఆవరణలో చైర్ పర్సన్ పతాకావిష్కరణ చేశారు ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఎన్నో మైలు రాళ్లను దాటుకొని భారత్ ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచిన దేశాల్లో ఒకటిగా నిలిచిందన్నారు స్వాతంత్ర్య సమరయోధుల జీవిత గాథలను భారతీయులంతా ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు వారి త్యాగం మరువలేనిది అని అన్నారు ఈసందర్భంగా ప్రజలందరికీ మరియు కౌన్సిల్ సభ్యులకు మున్సిపల్ కమిషనర్ వారి సిబ్బందికి మరియు మెప్మా సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ నాస్మిన్ సుల్తానా మోబిన్ మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కౌన్సిలర్లు కో అప్షన్ సభ్యులు మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్ మున్సిపల్ సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు

# ఏబీవీపీ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా ఆవిష్కరించిన కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్**

**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 15 అక్షరం న్యూస్**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెద్దపల్లి నగర శాఖ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏబీవీపీ కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు పూర్తి చేసుకుందని స్వాతంత్రం కోసం అనేకమంది వీరుల ప్రాణాలకు పణంగా పెట్టి పోరాడిన కారణంగా నేడు మనము స్వేచ్ఛా వాయువుల్ని పిలుస్తూ ఉన్నాం అని వచ్చినటువంటి స్వాతంత్రాన్ని ప్రపంచంలోనే భారతదేశాన్ని మొదటి స్థానంలో ఉంచే విధంగా దేశ ప్రజలు పాటుపడాలని విద్యార్థి పరిషత్ విన్నవించుకుంటుంది అన్నారు ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రతి పౌరులు కూడా బాధ్యతాయుతమైన పౌరులుగా నడుచుకోవాలని ఏబీవీపీ సమాజానికి విన్నవించుకుంటుందని అలాగే దేశంలో ఉన్నటువంటి పౌరులు అందరూ కూడా దేశ హితం కోసం దేశం భద్రత కోసం ఎల్లప్పుడూ ముందుండాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీపతి సాయి తేజ అజయ్ జోనల్ ఇన్చార్జులు రాకేష్ దినేష్ విష్ణు నాయకులు బన్నీ అభిరామ్ నిశాంత్ రాజు నగేష్ విక్రాంత్ సాయి తదితరులు పాల్గొన్నారు



# సేవ పరస్పర సహకార సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 15 అక్షరం న్యూస్**





సేవ పరస్పర సహకార సంఘం పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్స్ క్లబ్ ఐ స్క్రీనింగ్ క్యాంప్స్ డిస్ట్రిక్ట్ కమిటీ ఛైర్మన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శాశ్వత సభ్యులు మరియు నేత్రవైద్య నిపుణులు పూదరి దత్తాగౌడ్ హాజరై మువ్వన్నెల జెండాను ఎగరవేయడం జరిగింది వడ్డీలు చెల్లించకుండా ఆత్మహత్య చేసుకుంటున్న చిరు వ్యాపారులకు వడ్డీ లేని రుణాలు అందజేస్తూ ఒక వరం లాగా సంస్థ సేవలు అందిస్తుందని కొనియాడారు ఈ కార్యక్రమంలో సేవ బ్యాంక్ అధ్యక్షులు అబ్దుల్ హై జావీద్ బిఎంసి సభ్యులు అఖిల్ పాషా మొయిద్ హది సేవ సంస్థ స్టాఫ్ మరియు సజ్జాద్ వాహేద్ రౌఫ్ లతీఫ్ ఖాలీద్ ఖలీల్ ఎంఎ కలీం సుజాత్ బేగ్ ముక్తియార్ మసూద్ బేగ్ మతీన్ జావేద్ అలీ అజ్మి ఆరిఫ్ మరియు పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే మక్కాన్సింగ్ జన్మదినం సందర్భంగా స్వతంత్ర చౌక్‌లో రక్తదాన శిబిరం



**జ్యోతి నగర్ ఆగస్టు 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

50వ డివిజన్ లక్ష్మీ నగర్ స్వతంత్రచౌక్లో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ మైనార్టీ జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ ముబీన్ ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి వారు మహంకాళి స్వామ్ , 50 డివిజన్ కార్పొరేటర్ గనుముక్కుల మహలక్ష్మి తిరుపతి , మైనార్టీ ప్రెసిడెంట్ ఖాజా నజీముద్దీన్ , బులియన్ ప్రెసిడెంట్ జి. రవీంద్ర చారి , స్వర్ణకార ప్రెసిడెంట్ నరహరి , స్వర్ణకార డిస్టిట్ ప్రెసిడెంట్ ఆర్. శ్రీను ,కట్ట నగేష్ , 50 డివియన్ ప్రెసిడెంట్ గుర్రం. గోపి ,శ్రీనివాస్ , జి. సురేష్ ,జి. బాబు , టౌన్ ప్రెసిడెంట్ అబిడ్ , సీనియర్ నాయకులు రఫీక్ ,ఖాజా జేయ, జహీద్ బేగ్ , ముస్తక్ , ముహిద్ , సిరాజ్ , కలీం మరియు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోబిన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రేయస్సు కోరి ఈ రక్తదాన శిబిరం నిర్వహించామని చెప్పారు. ఈ శిబిరంలో దాదాపు 40 మంది పాల్గొన్నారని వివరించారు.

# ఎన్సీపీ పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.



**జ్యోతి నగర్ ఆగస్టు 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని పట్టణంలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మొదటగా భరతమాత చిత్ర పటానికి పూలమాల వేసి, భారత జాతీయ జెండా ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ " భారత స్వాతంత్ర్యోద్యమంలో అనేక మంది ప్రాణ త్యాగాలు చేశారని, బ్రిటీష్ వారిని భారతదేశం నుండి తరిమి కొట్టి భారతీయులకు స్వాతంత్ర్య ఫలాలు అందించిన మహనీయులను ఈరోజు ప్రజలందరూ స్మరించుకోవాలని, భారత స్వాతంత్ర్య సమరయోధులందరీ విగ్రహాలను రామగుండం కార్పొరేషన్ ఏరియాలో ప్రతిష్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్" చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర, నాయకులు చెన్నూరి నాగరాజు, బలరాం రెడ్డి, సయ్యద్ ముజాహిద్, గుల్లపల్లి రాజు, రాంరెడ్డి, భాస్కర్, సదానందం గౌడ్, జీవన్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# 78 వ స్వతంత్ర దినోత్సవ కవిసమ్మేళనము...!

**కవితా భారతి ఆధ్వర్యంలో డాక్టర్ నర్సన్ కవితా భారతి అధ్యక్షుల వారిచే జెండా ఆవిష్కరణ.**





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 15 (అక్షరం న్యూస్):**

78వ స్వతంత్ర దినోత్సవము పురస్కరించుకొని కవితా భారతి ఆధ్వర్యంలో జరిగిన,జెండా ఆవిష్కరణ మరియు కవి సమ్మేళనం జరిగింది.ముందుగా డాక్టర్ నర్సన్ కవితా భారతి అధ్యక్షులు జెండా ఎగరేయడము జరిగింది....తదనంతరం డాక్టర్ నర్సన్ సభకు అధ్యక్షులుగా కవి సమ్మేళన ము జరిగింది.ఈకవి సమ్మేళనములో తిగుళ్ల శ్రీహరి శర్మ,కే రాజిరెడ్డి విశ్రాంత ఉపాధ్యాయులు,ఆడెపు నారాయణ,ఎన్ బాలరాజు,జక్కని భూపతి,కొండబత్తిని రాజేందర్ ఉపాధ్యక్షులు,గూడూరి దశరథము,అద్దెంకి రాజు,డాక్టర్ వీరన్న,లొకిలి మౌనిక పాల్గొన్నారనీ కవితా భారతి ప్రధాన కార్యదర్శి మారుపాక కృష్ణ తెలియజేశారు......

# ఎమ్మెల్యే పుట్టినరోజున మేడిపల్లి సెంటర్లో అన్నదానం





**జ్యోతి నగర్ ఆగస్టు 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కాంగ్రెస్ పార్టీ ఎన్ టి పి సి పట్టణ అధ్యక్షులు ఆసిఫ్ పాష ఆధ్వర్యంలో ఘనంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ జన్మదినం సందర్భంగా ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో గురువారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపల్లి మల్లేష్ భరత్ గౌడ్ కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా జనగామ శివాలయంలో 108 కొబ్బరికాయలతో అర్చన

**జ్యోతి నగర్ ఆగస్టు 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



లిడివిజన్ అధ్యక్షులు జనగామ శివా చిలుకల శ్రీనివాస్ యాదవ్ జనగామ నారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ జన్మదిన సందర్భంగా గురువారం ఎమ్మెల్యే గారి పేరున అభిషేకం అర్చన కార్యక్రమం నిర్వహించారు.గౌరవ రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ జన్మదిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని జనగామ శ్రీ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో గౌరవ ఎమ్మెల్యే గారి పేరున అభిషేకం అర్చన చేపించడం జరిగింది అలాగే 108 కొబ్బరికాయలతో ఆ యొక్క త్రిలింగ రాజరాజేశ్వర స్వామికి అభిషేక కార్యక్రమం డివిజన్ అధ్యక్షులు జనగామ శివ చిలుకల శ్రీనివాస్ యాదవ్ జనగామ నారాయణ గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జనగామ కాంగ్రెస్ నాయకులు గుండెబోయిన శంకర్ యాదవ్ భీముని తిరుపతి గౌడ్ బొడ్డు జనగామ రాజలింగం కంది మురళి సున్నాయిల అశోక్ గారు జనగామ బద్రి గుండెబోయిన శివ స్వామి గారు జనగామ లింగస్వామి భీమ వికాస్ పెంట రవి బొడ్డు వెంకట గారు మిస్టర్ తూడి మంగగారు గడ్డం లక్ష్మీ గడ్డం నరసయ్య ముత్యాల రమేష్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# నేరెళ్ల శారద ను సన్మానించిన గౌడ నేతలు..

**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 15 అక్షరం న్యూస్**



పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ లో జరిగిన 78వ స్వాతంత్ర్య ఉత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ మహిళా కమీషన్ చైర్మన్ నేరెళ్ల శారదకు పెద్దపల్లి జిల్లా కు చెందిన పలు గౌడ సంఘాల నేతలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమీషన్ చైర్మన్ గా భాద్యతలు చేపట్టి మొదటి సారిగా పెద్దపల్లికి వచ్చిన నేరెళ్ల శారదా గౌడ్ ను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న కల్లు గీత సంఘం రాష్ట్ర నాయకులు సింగం సత్తయ్య గౌడ్, పెద్దపల్లి జిల్లా గోపా అధ్యక్షులు బాలసాని వెంకటేశం గౌడ్, సుల్తానాబాద్ మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్య గౌడ్, గోదావరిఖని గౌడ సంఘాల సమాఖ్య అధ్యక్షులు మేరుగు హన్మంతు గౌడ్, తిర్రి శంకర్ గౌడ్, సుధాకర్ గౌడ్, ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ఎన్టిపిసి ఎక్సిక్యూటివ్ డైరెక్టర్





**జ్యోతి నగర్ ఆగస్టు 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిగుండంలో గురువారం 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టౌన్షిప్ లోని మహాత్మా గాంధీ స్టేడియంలో జరిగిన ఈ వేడుకల్లో ఎన్ టి పి సి రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజాన్ పండ జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం సీఐఎస్ఎఫ్ యూనిట్ టౌన్షిప్‌లోని వివిధ పాఠశాలల విద్యార్థుల కవాతు అనంతరం గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీ కేదార్ రంజన్ పాండు ఇతర సందర్భంగా ఈడి కేదార్ రంజాన్ మాట్లాడుతూ ఎంతోమంది మహనీయుల త్యాగ ఫలితమే స్వతంత్రము అని అన్నారు. ఎన్టిపిసి రామగుండంలో త్వరలోనే 2400 మెగావాట్ల తెలంగాణ పవర్ ప్రాజెక్టులో మిగతా మూడు యూనిట్లు ప్రారంభమవుతాయని అన్నారు. 176 మెగావాట్ల సోర్స్ ఫ్లోటింగ్ సోలార్ పవర్ స్టేషన్ ను ప్రధానమంత్రి ప్రారంభించే అవకాశం ఉంటుందన్నారు. దేశ అభివృద్ధికి ఎన్ టి పి సి .కీలకమైన పాత్ర పోషిస్తున్నదని చెప్పారు. ఎన్టీపీసీ టౌన్షిప్‌లోని వివిధ పాఠశాలల విద్యార్థులు తమ సాంస్కృతిక ప్రతిభను ప్రదర్శించి, ఈవెంట్ యొక్క మొత్తం వైభవాన్ని పెంచారు. ఈ సందర్భంగా కేదార్ రంజన్ పాండు ఇతర ప్రముఖులతో కలిసి అత్యుత్తమ పనితీరు కనబరిచిన ఎన్ టి పి స ఉద్యోగులకు బిజినెస్ యూనిట్ హెడ్ మెరిటోరియస్ అవార్డును అందజేశారు. సిఐఎస్ఎఫ్ సిబ్బంది, ఐ సి హెచ్ భద్రతా అధికారులు కూడా తమ నిరంతర సేవలను అందించినందుకు సత్కరించారు. కవాతులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. జ్యోతిక వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా వివిధ క్రీడా పోటీల్లో విజేతలకు అవార్డులు అందించి ప్రోత్సహించారు. కార్యక్రమంలో డిఎంఎస్ అధ్యక్షురాలు శ్రీమతి చిన్మయి దాస్, అన్ని జిఎంలు, సీనియర్ కమాండెంట్, సిఐఎస్ఎఫ్, హెచ్ఓడిలు, దీప్తి మహిళా సమితి సభ్యులు, సంఘాలు, సంఘాల ఆఫీస్ బేరర్లు, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉద్యోగులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు..

## స్వాతంత్ర్యం మాజన్మ హక్కు అన్న ఎందరో దేశభక్తులు అమరులయ్యారు

**-అయ్యప్ప సేవకుడు, యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షుడు జనగామ తిరుపతి**



జ్యోతినగర్, ఆగస్ట్ 15 : స్వాతంత్ర్య పోరాటంలో స్వాతంత్ర్యం మాజన్మ హక్కు అని నినదించి ఎందరో దేశభక్తులు అమరులయ్యారు అని అయ్యప్ప సేవకుడు , యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షుడు జనగామ తిరుపతి అన్నారు. ఈ మేరకు ఎన్టీపీసీ లోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాదమిక పాఠశాలలో జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని జెండావందనం చేసి అనంతరం మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య పోరాట త్యాగధనులను ఆదర్శంగా తీసుకుని వారి బాటలో నడుస్తూ దేశభక్తిని పెంపొందించడమే మనం అర్పించే ఘన నివాళి అని అయ్యప్ప సేవకుడు , యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షుడు జనగమ తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాదమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, అంగన్వాడి టీచర్, ఆయా మరియు తల్లితండ్రులు పాల్గొన్నారు

## పంటను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టరుకు బాధితుడి ఫిర్యాదు**

**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 15 అక్షరం న్యూస్**



30 సంవత్సరాలుగా సాగుచేసుకుంటున్న తన వ్యవసాయ భూమిలో వేసిన పంటను ధ్వంసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కాల్వ శ్రీరాంపూర్ మండలం ఎదులాపూర్ గ్రామానికి చెందిన దొంతరవేన మధునయ్య జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశాడు ఈ సందర్భంగా మధునయ్య విలేకరులతో మాట్లాడుతూ ఎదులాపూర్ గ్రామంలో సర్వే నంబర్ 86/ఉ/9 లో ఎకరం వ్యవసాయ భూమి ఉందని దానిని దౌర్జన్యంగా ఆక్రమించుకోవడానికి దొంతరవేన కొమురయ్య అనే వ్యక్తి చూస్తున్నాడని అన్నాడు నాలుగేళ్ళుగా పక్షవాతానికి గురై మంచాన పడి ఉండటాన్ని అదునుగా తీసుకొని కొందరు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై పట్టా చేయించుకున్నాడని ఆరోపించాడు తమ కుటుంబ సభ్యులపై అక్రమ కేసులు బనాయిస్తున్నాడని వాపోయాడు తగు విచారణ జరిపించి తనకు న్యాయం చేయాలని మధునయ్య కలెక్టర్ ని ఉన్నత అధికారులను కోరాడు

## 10 ఎళ్ల కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శం

**ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామిలు నేరవేర్చాలి**

**రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్**



**జ్యోతి నగర్ ఆగస్టు 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎందరో మహనీయుల పోరాటాలు, మరెందరో బలిదానాల ఫలితమే దేశానికి స్వాతంత్ర్యమని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. 78 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగుండం నియోజకవర్గం కార్పోరేషన్ పరిధిలో తిలక్ నగర్ డౌన్ సీనియర్ సిటిజన్ హాల్ తిలక్ నగర్ డౌన్ ఆటో స్టాండ్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారు జాతీయ జెండాను ఎగురవేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహాత్మా గాంధీ నడిపించిన భారత స్వాతంత్ర్య పోరాట స్పూర్తితో శాంతియుత మార్గంలో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం, తొలి సిఎం కేసీఆర్ పాలనలో దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. . పోరాటం ద్వారనే దేశాని స్వాతంత్ర్యం సాధించామని పోరాటం ద్వారనే స్వరాష్ట్రాన్ని సాధించాలని పోరాటం ద్వారనే మనహక్కులను మనం సాధించుకోవాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ అముల నారాయణ కార్పోరేటర్లు పెంట రాజేష్ కల్వచర్ల కృష్ణ వేణి బాదె అంజలి గాధం విజయ టిబిజికె ఎస్ మిర్యాల రాజిరెడ్డి వడ్డెపల్లి శంకర్ జహిద్ పాషా బిఆర్ ఎస్ నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు గోపు అయులయ్య యాదవ్ చెలకలపల్లి శ్రీనివాస్ మేతుకు దేవరాజ్ పిల్లి రమేష్ అచ్చే వేణు నూతి తిరుపతి ఆడప శ్రీనివాస్ నూనె శరత్ కుమార్ చల్లా రవీందర్ రెడ్డి తోకల రమేష్ చల్లగురుగుల మెగిళి రాజేష్ జిట్టవేన ప్రశాంత్ కుమార్ ఇరుగురాళ్ల శ్రావన్ కోడి రామకృష్ణ సట్టు శ్రీనివాస్ పాలడుగుల కనకరాజు రామరాజు గఫార్ తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ మిత్రుడు దిటి బాలరాజు జన్మదిన వేడుకలు



**జ్యోతి నగర్ ఆగస్టు 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఈరోజు స్థానిక ప్రధాన చౌరస్తా వైట్ హౌస్ లో జిల్లా కాంగ్రెస్ నాయకులు మోహిద్ సన్నీ ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ ప్రియతమ మిత్రుడు దిటి బాలరాజు జన్మదిన సందర్భంగా చౌరస్తాలో భారీ కేకులు కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ బాలరాజు కి శాలువా బొకేలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు చెరుకు బుచ్చిరెడ్డి, ఉల్లెంగల రమేష్, జనగామ శ్రీనివాస్, కార్పొరేటర్ బాల రాజ్ కుమార్, కృష్ణ, కోట రవి, సిరాజ్, హమీద్, ఇస్మాయిల్, కొమురయ్య, చిగురు సాయి, కుల్లా వెంకటేశ్వర్లు, కత్తిరిమల రమేష్, ఐలయ్య, గట్ల రమేష్, అశోక్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయంలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**జ్యోతి నగర్ ఆగస్టు 15 పెద్దపల్లి జిల్లా అక్షరము న్యూస్**

ఈరోజు స్థానిక ప్రధాన చౌరస్తాలోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కార్యాలయంలో 78వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం 78వ ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.

గోదావరిఖనిలోనే టీబీజీకెఎస్ కేంద్ర కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి టీబీజీకేస్ అధ్యక్షులు మిర్యాల రాజి రెడ్డి హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొగ్గు గనుల రక్షణ కోసం స్వతంత్ర పోరాట స్పూర్తితో సింగరేణి పరిరక్షణకు కదిలి రావాలని పిలుపునిచ్చారు. టీబీజీకేస్ ఆర్ జీవన్ ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి, నునె కొమురయ్య , జావిద్ పాషా, ఎల్ వెంకటేష్ .చెల్పూరి సతీష్. పొలాడే శ్రీనివాస్. చల్లా రవీందర్ రెడ్డి, చిలకలపల్లి శ్రీనివాస్ . ఎం రాజేశం, కొయ్యడ రమేష్ ,బొగ్గుల సాయి పులిపాక శంకర్, గోపి, జనగామ మల్లేష్, రొడ్డ సంపత్, కలదర్ రెడ్డి, తాటి కంటి తిరుపతి, నూతి రాజ్ కుమార్, వెంకట్ రెడ్డి, మురళి, ఆరిఫ్, సాయిచరణ్. భాస్కర్ .మీసరాజు . నడిపల్లి మురలీదర్ రావు ,చిప్ప రాజేష్ దేవరాజు, శ్రీనివాస్ పైడి నగేష్ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

## రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**జ్యోతి నగర్ ఆగస్టు 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండము కమిషనరేట్ కార్యాలయం నందు అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సాయుధ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని పతాకానికి అందిస్తూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లిఅడిషనల్ డీసీపీ అడ్మిన్ మాట్లాడుతూ..లి రామగుండము కమీషనరేట్ ప్రజలకు పోలీస్ అధికారులకు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో గోదావరి ఖని ఏసీపీ రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్ర రావు , టాస్క్ ఫోర్స్ ఏ సి పి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, సీఐ లు, ఎస్ఐ లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, శ్రీనివాస్, సూపరింటెండెంట్ మనోజ్ కుమార్, సిసి పవన్ రాజ్, గౌస్, వివిధ వింగ్స్ , సిపిఒ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## ఎన్ యు జె ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు...!

**తొలిసారి జర్నలిస్టు కాలనీలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎన్ యు జె ఐ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కోడం కనకయ్య మరియు కార్యవర్గ సభ్యులు.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్ట్ - 15 (అక్షరం న్యూస్):**



వేములవాడ పట్టణంలోని నేషనల్ యూనియన్ జర్నలిస్టు ఆఫ్ ఇండియా (ఎన్యూజే - ఐ) ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నంది కమాన్ వద్ద గల జర్నలిస్టు కాలనీలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొడం కనకయ్య తొలిసారిగా జాతీయ జెండాను ఆవిష్కరించి, గీతాలాపన చేశారు. అనంతరం స్వాతంత్ర భారతం కోసం పాటుపడిన సమర యోధులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కోడం కనకయ్య మాట్లాడుతూ భారతదేశాన్ని పరాయి పాలన నుండి విముక్తి కల్పించడానికి ఎంతోమంది మహనీయులు ప్రాణ త్యాగాలు అర్పించారని, అలుపెరుగని పోరాటం చేశారని గుర్తు చేశారు. ఆ మహనీయుల పోరాట ఫలమే భారత స్వాతంత్ర్యమన్నారు. భారత ప్రజలందరూ ఈరోజు స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవిస్తున్నారంటే ఆ మహనీయుల ఎనలేని కృషి వల్లనే సాధ్యమైందన్నారు. ప్రతీ ఒక్కరూ మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని, వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. దేశ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, ప్రజలకు వారధిగా జర్నలిస్టులు కృషి చేస్తున్నారని తెలిపారు. అందువల్ల జర్నలిస్టుల సంక్షేమంకు ప్రభుత్వాలు పెద్ద పీట వేయాలని కోరారు. వేములవాడ పట్టణంలోనీ నంది కమాన్ వద్ద జర్నలిస్టులకు కేటాయించినటువంటి స్థలాలలో డ్రైనేజీ, బోరుబావి, తదితర మౌలిక వసతులను కల్పించేందుకు తగిన కృషి చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కోరారు. అలాగే 2025 సంవత్సరంలో గణతంత్ర దినోత్సవం జరుపుకునే సమయానికి అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం నుండి చేకూరే లబ్ధిని చేర్చాలని, దీనిలో భాగంగా ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఇళ్ల పట్టాలు మంజూరయ్యేలా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో పోరాడి సాధించుకుందామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు కొప్పుల బుచ్చి రాములు తోపాటు ప్రధాన కార్యదర్శి దూస రాజేందర్, ఉపాధ్యక్షులు ఏనుగుల శ్రీనివాస్, గున్నాల నరేష్, సహాయ కార్యదర్శి చిలుక దేవదాసు, కోశాధికారి జక్కుల మహేష్, సంయుక్త కార్యదర్శి కోడం సురేష్, సభ్యులు చీకటిమల్ల చంద్రశేఖర్, నారెడ్డి నరేందర్ రెడ్డి, నర్సింగోజు రాంకిషన్, తాటిపల్లి నరసింహస్వామి, కుమ్మరి రమేష్, సుల్తాన్ శేఖర్, నూక సంతోష్, చిలుక బాబు తదితరులు పాల్గొన్నారు.

## 78వ స్వాతంత్ర్య వేడుకలలో ఎమ్మెల్యే విజయరమణ రావు

**పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 15 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం రోజున 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేసి పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, పెన్నులు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు పంపిణీ చేశారు. అనంతరం పెద్దపల్లి నియోజకవర్గం సుల్తానాబాద్ మండలం, కాట్నపల్లి గ్రామంలో మరియు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో, ప్రభుత్వ ఆసుపత్రిలో, పెద్దపల్లి పట్టణంలోని బ్రాహ్మణ సంఘ కార్యాలయం, అమర్ చంద్ కళ్యాణ మండపం రిక్రియేషన్ క్లబ్ లో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో గాంధీ విగ్రహం వద్ద, కామన్ వద్ద ఆటో అసోసియేషన్ ఆధ్వర్యంలో, తెలుగు తల్లి విగ్రహం ఆవరణలో, బస్ స్టాండ్ ఆవరణలోని వ్యాన్ అసోసియేషన్ మరియు రైల్వే స్టేషన్ హమాలీ సంఘం ఆధ్వర్యంలో 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేసి, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ళ శారదకి గౌరవ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు స్వాగతం పలికారు.

గురువారం రోజున 78 వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ శ్రీమతి నేరెళ్ల శారద గారిని పెద్దపల్లి ఆర్ %ఉ% బి గెస్ట్ హౌస్ లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్ప గుచ్చాన్ని అందజేసి అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నేరెళ్ల శారద గారు మరియు జిల్లా మెజిస్ట్రేట్ కలెక్టర్ గారితో అలాగే జిల్లా అధికారులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు వీక్షించి అనంతరం ప్రభుత్వ అధికారులకు ప్రశంస పత్రాలను అందజేసి తదుపరి పలువురు ఏర్పాటు చేసిన స్టాల్ సెంటర్లను సందర్శించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత అధికారులు, పోలీసు యంత్రాంగం మరియు పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**జ్యోతి నగర్ ఆగస్టు 15 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

జాతీయ మాల మహానాడు సంఘం గోదావరిఖ ని చౌరస్తా ఆఫీసులో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పతాక ఆవిష్కరణ జరిగింది.

ఈ కార్యక్రమం ప్రెసిడెంట్ పిట్టల వెంకటి, అధ్యక్షులు మాలెం మధు ఆధ్వర్యంలో నిర్వహించారు. సీనియర్ సిటిజెన్లు,తదితర పార్టీల నాయకులు,కుల మతాలకు అతీతంగా పాల్గొనడం జరిగింది .ఈ కార్యక్రమం రామస్వామి మరియు నూకలముండయ్యా ఎరుకల లింగమూర్తి ఎరకల లక్ష్మణ్ రావు, నంది నగేష్. మద్దెల శ్రీనివాస్ , కొండ కుమారు,సంకె అశోక్, నంది నరేష్, దాసరి రమేష్ మరియు మాల సంఘం సభ్యులు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.



## ఘనంగా78వస్వాతంత్రదినోత్సవవేడుకలు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు15/అక్షరం న్యూస్:**
ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు గురువారం78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయం మండల వి ద్యాభివృద్ధి కార్యాలయం వ్యవసాయ కా ర్యాలయం ఇందిరా కాంతి పథకం కార్యాల యం తహసిల్ కార్యాలయంలో స్థానిక ము న్సిపల్ కార్యాలయంలో మున్సిఫ్ కోర్టు అట విశాఖ నీటి పారుదల శాఖ మిషన్ భగీరథ విద్యుత్ తదితర కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జెండాను ఆవిష్కరిం చారు అర్ డి ఓ కార్యాలయంలో మన్నే ప్ర భాకర్ డి.ఎస్.పి కార్యాలయంలో డి.ఎస్ పి శ్రీనివాసులు పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీంద్రనాయక్ జెండాను ఆవి ష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు

## ఉరివేసుకొని యువతి ఆత్మహత్య



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 15(అక్షరం న్యూస్):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలో ఓ యువతి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మార్పాటి నిఖిత (22) అనే యువతి కాకతీయ యూనివర్సిటీ లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువుతుంది.నిఖిత తన అమ్మమ్మ పారుపల్లి వెంకటమ్మ తో ఎక్కువ చనువుగా ఉండేది. గత కొన్ని రోజులుగా వెంకటమ్మ ఇంటికి రావడం లేదని, తీవ్ర మనస్థాపంతో ఉరి వేసుకుని చనిపోయినట్టు మృతురాలి తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నాడు. బుధవారం నిఖిత కాలేజీలో ఎగ్జామ్ రాసి వచ్చి, రాత్రి 9 గంటలకు అందరితో కలిసి భోజనం చేసి,ఆ తర్వాత పైన రూమ్ కి వెళ్లి పడుకుంది. గురువారం ఉదయం 9 గంటలకు కూడా నిద్ర లేవకపోవడంతో ఫోన్ చేయగా,లిఫ్ట్ చేయలేదు. వెళ్లి చూడగా తలుపులు పెట్టి ఉన్నాయి. తన స్నేహితుడైన చాంద్ పాషా సహాయంతో తలుపు తెరిచి చూసేసరికి, చున్నితో ఫ్యాన్ కు ఉరి వేసుకొని వేలాడుతూ కనిపించింది. నిఖిత తండ్రి మార్పాటి మహేందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 15 (అక్షరంన్యూస్)**
ఖమ్మం ఎస్.బి. ఐ.టి.కళాశాల వద్ద ఆటోస్టాండ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ అతిధి గా హాజరై జెండా ఆవిష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆటో స్టా%శీ%డ్ అడ్డా ప్రెసిడెంట్ రుద్రాక్ష రమేష్, వైస్ ప్రెసిడెంట్ షేక్ లాల్ పాషా, సెక్రటరి చంటి, సభ్యులు రవి, శాబీర్, మహేష్, రమేష్, మహేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు..

## యన్.బి.ఐ.టి. కళాశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...




**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 15 (అక్షరంన్యూస్)**
స్థానిక ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి ఆవిష్కరించారు. అనంతరం కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ మహనీయుల త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవించే స్వాతంత్ర్యం అని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం అనుభవించటం అంటే మరింత భాద్యతగా మెలగటమని తెలిపారు.
కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి మాట్లాడుతూ సాధించిన స్వాతంత్ర్యం భవష్యత్ తరాలు ఫలప్రదం చేసుకోవాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా" జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం పోరాడే స్థాయి నుండి ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఎదిగామని, ఈ క్రమంలో ఎంతో నేర్చుకున్నామని, ప్రపంచంలో బలమైన శక్తిగా తయారయామని, భవిష్యత్తు మనదేనని వారు విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా" కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్,జి. ప్రవీణ్ కుమార్, డా" జె. రవీంద్రబాబు, డా" యన్. శ్రీనివాసరావు, వివిధ విభాగ అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన ఎంపీ రఘురాం రెడ్డి..

**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 15 (అక్షరంన్యూస్)**
ములకలపల్లి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం పూసుగూడెంలోని సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ మోటార్లను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించడానికి వచ్చిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి గురువారం ఘన స్వాగతం పలికారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ లో వచ్చిన రేవంత్ రెడ్డికి హెలిపాడ్ వద్ద పుష్పగుచ్ఛమిచ్చి శాలువా కప్పారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ప్రాజెక్టు వద్దకు వెళ్లారు.



# భారతదేశంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపే ప్రయత్నం...

**ముగ్గురు మంత్రుల నేతృత్వంలో జిల్లాకు అభివృద్ధి ఫలాలు...**
**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో బేబి స్వర్ణకుమారి, దయాకర్ రెడ్డి**



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 15 (అక్షరంన్యూస్)**
ఖమ్మం : కాంగ్రెస్ హయంలో భారతదేశంలోని తెలంగాణను అగ్రామిగా నిలిపే ప్రయత్నం జరుగుతోందని, ముగ్గురు మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు నేతృత్వంలో జిల్లాకు అభివృద్ధి ఫలాలు దక్కుతున్నాయని ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ... మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని స్వాతంత్ర్యం అనంతరం మనదేశం శాస్త్ర, సాంకేతిక రంగాల్లో గణనీయ అభివృద్ధిని సాధించి అగ్రదేశాల స్థాయిన నిలిచిందన్నారు. రెవెన్యూ శాఖ మంత్రిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి తన సొంత నియోజకవర్గాన్ని అభివృద్ధిలో కొత్తపుంతలు తొక్కుతోందని అన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్





**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 15 (అక్షరంన్యూస్)**
78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కామేపల్లి మండలంలో రైతు వేదిక, ప్రైమరీ స్కూల్, పండితాపురం అంబేద్కర్ సెంటర్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం రాకముందు దాదాపు 100 ఏళ్ల ముందు నుంచే ఎన్నో పోరాటాలు ఉద్యమాలు జరిగాయని, ఎందరో తమ ప్రాణాలను త్యాగం చేసి అమరులయ్యారని, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని వెళ్ళగొట్టి, మనకు స్వేచ్ఛను ప్రసాదించారని , వారి త్యాగ ఫలితంగా నేడు స్వేచ్ఛను అనుభవిస్తున్నామని, ప్రతి ఒక్క భారతీయుడు వారిని గుర్తు చేసుకుని స్మరించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు బ్రిటిష్ వారు వెళ్లిపోయాక కూడా ఇంకా వారి చట్టాలు అమలు కావడం మన దురదృష్టం అని ఆవేదన వ్యక్తం చేశారు. పన్నులు ఎగ్గొట్టిన వారిని, నల్లధనం విదేశాలలో దాచిన వారిని, రాజ లాంచనాలతో పాలకులు గౌరవిస్తున్నారని, ఎన్నికలప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం రైతే రాజు అని, రైతుల కోసం తాత్కాలిక ప్రయోజనాల కల్పిస్తారని, కానీ శాశ్వతంగా ఏ విధంగా చూసినా రైతు నలిగిపోతూ అవస్థ పడుతున్నాడని రైతును పట్టించుకునే నాథుడే లేదని, రాజ్యాంగంలో కొన్ని లోపాలను సరి చేయాలని రాజకీయ పార్టీలు ఒత్తిడి తెస్తున్నాయని, కానీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలాలను క్రింది స్థాయి మనిషికి పూర్తిస్థాయిలో అందడం లేదని, ఇన్ని సంవత్సరాలు స్వాతంత్రం వచ్చినప్పటికీ దేశంలోఆకలి, పేదరికం, కుల వివక్ష, లింగ వివక్ష, అసమానత్వం ఇంకా అలాగే ఉన్నాయని, ఇవన్నీ నిర్మూలించబడి మంచి రోజులు వచ్చినప్పుడే నిజమైన స్వాతంత్రం వచ్చినట్లుగా ఉంటుందని, మనకంటే వెనక స్వాతంత్రం తెచ్చుకున్న దేశాలు, ఎన్నో విధాలుగా ఆర్థికంగా బలపడిపోయాయని, మన దగ్గర రాజకీయ కుట్రల వల్ల అభివృద్ధి చెందలేకపోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, మాజీ సర్పంచ్ బానోత్ నరసింహ నాయక్ శీలం పుల్లయ్య ,ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, చల్ల మల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, మంద రవి మోదుగు రాము, దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్, బానోత్ లక్ష్మ, గుండ్ల వెంకన్న, శీలపాక ఉపేందర్, విద్యార్థులు ఉపాధ్యాయులు, మహిళా సంఘాల నాయకులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంపీడీవోగా వీరేశం



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 15(అక్షరం న్యూస్):**

మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన భీమదేవరపల్లి ఎంపీడీవో నాగంపల్లి వీరేశంకి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టరేట్ లో జరిగిన వేడుకల్లో మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీవో గా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. మండలంలో నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం, వృక్షోత్సవం కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినందుకు ఈ ప్రశంస పత్రం లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో మండలాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానన్నారు. ఎంపీడీవో వీరేశంకి ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మండల నాయకులు, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## లయన్స్ క్లబ్ కార్యాలయంలో పతాకావిష్కరణ

**పేద విద్యార్థికి రూ.15 నగదు అందజేత...**





**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 15 (అక్షరంన్యూస్)**
లయన్స్ క్లబ్ కార్యాలయంలో ఆ క్లబ్ ఖమ్మం కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బొలికొండ శ్రీనివాసరావు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఇంజనీరింగ్ చదువుతున్న పేద విద్యార్థికి 15 వేల రూపాయల నగదు అందజేశారు. అనంతరం బోనకల్ సమీపంలో బుద్ధ రిహాబిలిటేషన్ కేంద్రాన్ని, మదర్ తెరిస్సా మెంటల్ రిట్రాక్టెడ్ హోామ్ ను సందర్శించి వారికి బియ్యం, పండ్లు, బిస్కెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్ పిడిజి డాక్టర్ రాఘవరెడ్డి, ఆర్ సి డాక్టర్ పూర్ణచంద్రరావు, లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి గెల్లా శ్రీరామ్, లయన్స్ మల్లికార్జునరావు డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు, విశ్వేశ్వరరావు, కృష్ణారెడ్డి, దుర్గ నాగేశ్వరరావు, లక్ష్మణరావు, సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వివాహవేడుకలకుహాజరైనమాజీ ఎమ్మెల్యే :జాజాల సురేందర్



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 15/అక్ష రంన్యూస్:**
ఎల్లారెడ్డి డివిజన్ నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఆర్టీసీడ్రైవర్ మాలపాటి వెంకటే శం కుమారుని వివాహవేడుకలకు గురు వారం ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ హాజరై నూతనవధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఆయ న వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు తది తరులు ఉన్నారు

## వైరాలో ఘనంగా 78 వ స్వాతంత్ర వేడుకలు



**ఖమ్మం/వైరా ఆగస్టు 15 (అక్షరంన్యూస్)**
వైరా పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలో78వ స్వాతంత్ర వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. వైరా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూభారత స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తిగా అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణ ధ్యేయంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా వైరా మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ సూతకాని జైపాల్ ఆర్యవైశ్య కళ్యాణమంటపంలో డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి వైరా గాంధీ చౌక్ లో వర్తక సంఘంఅధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఎమ్మార్వో కార్యాలయం ఎండిఓ కార్యాలయం గవర్నమెంట్ ప్రభుత్వ ఆసుపత్రి ట్రెజరర్ ఆఫీస్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేద పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలలు ప్రభుత్వ జూనియర్ కళాశాల జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో గాంధీచౌక్ లో కమిషనర్ వేణు, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మాజీ రాష్ట్ర మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బొర్ర రాజశేఖర్, కౌన్సిలర్లు మాదినేని సునీత, బత్తుల గీత ,దారేల్లి పవిత్ర కుమారి గీత కో ఆప్షన్ సభ్యురాలు నూకల అన్నపూర్ణ, నూకల ప్రసాద్ రావు, నూకల వాసు, మిట్టపల్లి సత్యంబాబు, పెనుగొండ ఉపేందరరావు, గద్దె నీరజ, పులి కృష్ణార్జునరావు మెప్ప సిబ్బంది. పుర ప్రముఖులు స్వాతంత్ర సమరయోధులు ఉద్యమకారులు పాల్గొన్నారు.

## ఘనంగా78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు.

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్**

**శేరిలింగంపల్లి ఆగస్టు 15 అక్షరం ప్రతినిధి**
హఫీజ్ పేట్ డివిజన్ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సమరయోధుల పోరాట పటిమ, అమరవీరుల త్యాగఫలం భారతజాతి విముక్తి పొందిన చారిత్రాత్మకమైన రోజు, వారిని స్మరించుకుంటూ 109 హఫీజ్ పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ చే ఏర్పాటు చేసిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను చిన్నారులు, విద్యార్థులు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకేపుడి గాంధీ జెండా ఆవిష్కరణ చేశారు. పెద్ద ఎత్తున డివిజన్ లోని కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ బాలింగ్ గౌతమ్ గౌడ్ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు.



# ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం..

**-సీతారామ"పై బీఆర్ఎస్ వి పచ్చి అబద్ధాలు..**
**-ముగ్గురు మంత్రుల నేతృత్వంలో విస్తృత అభివృద్ధి...**
**-ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**
**-కూసుమంచిలోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండావిష్కరణ..**

**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 15 (అక్షరంన్యూస్)**

కూసుమంచి: ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటినీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని, ఆరు గ్యారెంటీలను ఆచరణలో పెట్టామని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆయన రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీని ముఖ్యమంత్రి వైరాలో ప్రారంభిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం రుణమాఫీని అసలు పట్టించుకోనే లేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ ఏడు నెలల కాలంలోనే ఎంతో చేసిందని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేసింది శూన్యమని తెలిపారు. సీతారామ ప్రాజెక్ట్ 80 శాతం వారే పూర్తి చేసినట్లుగా చెబుతున్నారని, అవన్నీ పచ్చి అబద్దాలని ఎంపీ రఘురా%శీ% రెడ్డి విమర్శించారు. రూ.19వేల కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును గత ప్రభుత్వ పాలనలో చేపడితే వారు ఖర్చుపెట్టింది కేవలం రూ.7వేల కోట్లేనని, ఆ తర్వాత నిధులను కేటాయించి పనులు పూర్తిచేయిస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. బీఆర్ ఎస్ పాలనలో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ఉంటుందో, కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొందని విమర్శించారు. కాంగ్రెస్ పై నమ్మకంతో ప్రజలు పట్టం కట్టారని, బీఆర్ఎస్ వారు కాస్త ఓపిక పట్టి తాము చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూడాలని సూచించారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రివర్యులు ఉభయ జిల్లాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా ఎంపీ



రఘురా%శీ% రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, శ్రీనివాస్ నాయక్, కొప్పుల అశోక్, నాయకులు శ్రీనివాసరెడ్డి, హఫీజుద్దీన్, కొడాలి గోవిందరావు, జొన్నలగడ్డ రవి, కొప్పుల చంద్రశేఖర్, బజ్జూరి వెంకటరెడ్డి, వెన్నపూసల సీతారాములు, భీష్మా చారి, రామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, బారి వీరభద్రం, పెంద్ర అంజయ్య, వినోద, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు అరెస్ట్ చేసిన పిడిఎస్‌యు పివైఎల్ నాయకులను విడుదల చేయాలి ...



**ఖమ్మం/ వైరా ఆగస్టు 15 (అక్షరంన్యూస్)**

గురువారం వైరా నియోజకవర్గ కేంద్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా, ప్రగతిశీల యువజన సంఘం,ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాకు జనరల్ యూనివర్సిటీ ఇవ్వాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని ముఖ్యమంత్రి కి మెమో రాండం ఇవ్వడానికి ప్రదర్శనగా వెళుతున్న విద్యార్థి, యువజన సంఘ నాయకులను, కార్యకర్తలను పోలీసులు అక్రమంగా చేసి,వైరా పోలీస్ స్టేషన్లో నిర్భందించటాన్ని ప్రజలు ప్రజాస్వామ్యవాదులు నిరసించాలని పి వై ఎల్ జిల్లా కార్యదర్శి ఎన్ వి రాకేష్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి వి వెంకటేష్ ఒక ప్రకటనలో కోరారు. విద్యార్థుల విభజనల సమస్యలను ముఖ్యమంత్రి కి విన్నవించడానికి వెళుతున్న వారిని అక్రమంగా చేయడం కనీసం వినతిపత్రాన్ని తీసుకోవడానికి కూడా నిరాకరించటం సరైనది కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అరెస్ట్ అయిన వారిలో పిఓఏలు జిల్లా కార్యదర్శి ఎన్ వి రాకేష్, జిల్లా ఉపాధ్యక్షులు మంద సురేష్, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు టి లక్ష్మణ్,కార్యదర్శి వి వెంకటేష్ పిడిఎస్యు నాయకులు శ్రీను, సందీప్, యశ్వంత్, వెంకట్,ప్రణయ్ తదితరులు ఉన్నారు. ముఖ్యమంత్రి కేమో ఇవ్వడానికి పోతున్న విద్యార్థి యువజన సంఘం



నాయకులను అక్రమంగా పోలీసులు అరెస్ట్ చేసి వైరా పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం సరైన విధానం కాదని వారిని వెంటనే విడుదల చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా )ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో గురువారం డిమాండ్ చేశారు వైరాలో ముఖ్యమంత్రి రుణమాఫీ పథకం బహిరంగ సభ నిర్వహిస్తున్న సందర్భంగా ఖమ్మం జిల్లాకు జనరల్ యూనివర్సిటీ ఇవ్వాలని జాబ్ క్యాలండర్ ప్రకటించాలని పిశాచివరాలను అరికట్టాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడానికే వెళుతున్న పిడిఎస్ యు, పి వై ఎల్ నాయకులను కార్యకర్తలను పోలీసులు అక్రమంగార చేయడం సరైన విధానం కాదని ప్రజాస్వామ్య పద్ధతిలో ఎవరైనా తమ సమస్యలను విన్నవించుకునే హక్కు ఉన్నదని,ఆవిధంగా వినతి పత్రం ఇవ్వడానికి వెళ్తుంటే అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో నిర్బందించడం తప్పుడు పద్ధతిని వెంటనే వారిని విడుదల చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు సి వై పుల్లయ్య వైరా డివిజన్ కార్యదర్శి కె అర్జున్ రావు, పార్టీ వైరా మండల కార్యదర్శి ఎలదండి బాబు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## వైరాలో పిడిఎస్‌యు, పివైఎల్ నాయకుల అక్రమ ఆరెస్ట్ ను ఖండిచండి..

**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 15 (అక్షరంన్యూస్)**



ఖమ్మం జిల్లాకు యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని కోరుతూ బుధవారం ఖమ్మం జిల్లాకు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలవడానికివైరా పట్టణంలోని సభా ప్రాంగణానికి శాంతియుతంగా వెళుతున్న పి డి ఎస్ యు,
పి వై ఎల్ జిల్లా కార్యదర్శులు వి వెంకటేష్, ఎన్. వి రాకేష్ పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు టి లక్ష్మణ్,
పి వై ఎల్ రాష్ట్ర నాయకులు మంద సురేష్ లతోపాటు అక్రమంగా అరెస్టు చేసిన పి డి ఎస్ యు పి వై ఎల్ నాయకుల అక్రమ ఆరెస్ట్ ను పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ప్రజలు,ప్రజాస్వామికవాదులు, మేధావులు, బుద్ధి జీవులు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, బుద్ధి జీవులు, విద్యార్థులు, ఖండించాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కూడా ముఖ్యమంత్రి నిరకరించడం దుర్మార్గం. తక్షణమే విద్యార్థి నాయకత్వంపై నిర్బందాన్ని విడనడాలి. అక్రమంగా అరెస్ట్ చేసినా పి డి ఎస్ యు, పి వై ఎల్ నాయకులను తక్షణమే విడుదల ప్రధాన కార్యదర్శి, పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర కమిటీ. నామాల ఆజాద్ చేయాలండి డిమాండ్ చేశారు.

## శ్రీకృష్ణ విఘ్నేశ్వర క్లీనింగ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న డాక్టర్ లోకేష్ యాదవ్..

**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 15 (అక్షరంన్యూస్)**



వైరా రోడ్డు ఖమ్మం సమీపంలో వి. వెంకటపాలెంగ్రామ%శీ%, వందనం రోడ్డు వద్ద నూతనంగా డాక్టర్ బట్టు తిరుపతిరావు ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ కృష్ణ విఘ్నేశ్వర క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమ%శీ%లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి, ఉస్మానియా జేఏసీ అధ్యక్షులు డాక్టర్ లోకేష్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లినిక్ రోజురోజుకు దిన దిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి వారి మన్నలను పొందాలని అన్నారు. ఈ సందర్భంగా షాపు యాజమాన్యానికి ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ భవ్య హాస్పిటల్స్ అధినేత డాక్టర్ శ్రీ రవి ప్రకాష్, ఖమ్మం 14వ డివిజన్ కార్పొరేటర్ కురాకుల వలరాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే మంచి భవిష్యత్తు : డాక్టర్ వెంకటేశ్వర్లు..

**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 15 (అక్షరంన్యూస్)**

తల్లాడ: క్రమశిక్షణ కలిగిన చదువుతోనే స్టూడెంట్స్ కు భవిష్యత్తు ఉంటుందని తెలగవరం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వెంకటేశ్వర్లు సూచించారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని గురువారం అంజనాపురం పాఠశాలలో స్టూడెంట్స్ కు పెన్నులు, పెన్సిల్స్, స్టేషనరీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం టీచర్స్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ పోలీస్ సేవ పథకాన్ని అందుకున్న ఎల్లారెడ్డి డి.ఎస్.పి. శ్రీనివాసులు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు15/అక్షరంన్యూస్:**

ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివా సులు ఉత్తమ పోలీస్ సేవ పథకాన్ని అం దుకున్నారు 2023వ సంవత్సరంలో ఉత్త మ సేవా పథకానికి ఆయనఎంపిక కాగా గురువారం78వ స్వాతంత్రదినోత్సవం సం దర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇంది రాగాంధీ స్టేడియంలో ఏర్పాటుచేసినస్వా తంత్ర దినోత్సవ వేడుకలలో ఆయనకు తె లంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేష న్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి చేతుల మీదు గాఉత్తమసేవాపథకాన్నిఅందజేశారు

## ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మైసా పాపారావు**
**మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు నివాళులర్పించిన...**
**ఐ జేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ**

**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 15 (అక్షరంన్యూస్)**

టియుడబ్ల్యూ ఐ జేయూ ప్రెస్ క్లబ్, నగర కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మైసా పాపారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి టియుడబ్ల్యూజే (ఐ జేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణు గోపాల్ హాజరై మహాత్మా గాంధీ , అంబేద్కర్ చిత్ర పాటలకు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం రాం నారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన వీరులకు జోహార్లు అర్పిస్తూ.... మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. నాటి త్యాగాలను నేటి యువతరానికి గుర్తు చేయాల్సిన అవసరముందన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధులైన జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పాలకులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలోయూనియన్ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, యూనియన్ నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ కోశాధికారి నామా పురుషోత్తం, యూనియన్ జిల్లా నాయకులు మోహినుద్దీన్, ఏలూరి వేణు, జనార్దనా చారి, మేడి రమేష్, కొమిరె వెంకటేశ్వర్లు, కళ్యాణ్, నాగేశ్వరరావు, మధులత, సురేష్, తదితరులు పాల్గొన్నారు..



## సొసైటీ కార్యదర్శి సేవలకు గుర్తింపు.



**ములుగు/నూగూరు వెంకటాపురం/ఆగస్టు 15/అక్షరం న్యూస్:-**

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో పనిచేస్తున్న కార్యదర్శి ఆర్.వి.వి సత్య నారాయణ ఉత్తమ సేవకుడిగా గుర్తింపు పొందారు.గురువారం ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా ఉత్తమ సేవకుడిగా సత్యనారాయణ ప్రశంసా పత్రాన్ని అందు కున్నారు.మారుమూల ఏజెన్సీలో పనిచేస్తూ మండలంలోని రైతులకు సహకార పరపతి సంఘం ద్వారా అందించిన సేవలకు సత్యనారాయణ ఉత్తమ సేవకుడి ప్రశంసా పత్రాన్ని అందుకోవడంతో సొసైటీ అధ్యక్షులు చిడెం మోహనరావు,ఉపాధ్యక్షులు చిట్టెం ఆదినారాయణ, పాలకవర్గ సభ్యులు, అభిమానులు,రైతులు, సత్యనారాయణను అభినందించారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 15 (అక్షరంన్యూస్)**

శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సమస్త అధినేత వత్సవాయి రవి తొలుత జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ దేశం ఆర్థికంగా పటిష్టంగా ఉంటదని అభిప్రాయపడ్డారు. ఎంతోమంది త్యాగాల ఫలితంగా ఇవాళ మనం స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నామని పేర్కొన్నారు. మనదేశంలో ఎంతో యువ శక్తి ఉందని సెడువేసనలకి బానిసలు కాకుండా భవిష్యత్తుపై దృష్టి సారించాలని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆఫీసు, మార్కెటింగ్ పోగుల రవి కుమార్, షేక్ తాజుద్దీన్, కాసాని శ్రీశైలం, అలవాల నారాయణ, కళ్యాణ్ చౌదరి, గాలి నారాయణ, బోళ్ల శ్రీ కృష్ణ,సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు..**



**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 15 (అక్షరంన్యూస్)**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి టియుడబ్ల్యూజే (టిజేఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ... మహనీయుల త్యాగాల ఫలితంగానే స్వాతంత్రం సిద్ధించిందని అన్నారు. నాటి నుండి ప్రజలందరూ సంపూర్ణమైన స్వేచ్ఛను కలిగి జీవిస్తున్నారన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడి అసువులు బాసిన వారి త్యాగాలను, చరిత్రలను భవిష్యత్తు తరాలకు తెలియజేయవలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అదేవిధంగా సమసమాజ స్థాపనకు జర్నలిస్టులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు టీఎస్ చక్రవర్తి, గోవింద్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, వి. సంతోష్, శ్రీధర్, సతీష్, వి. వెంకటకృష్ణ, పానకాలరావు, రమేష్, రామకృష్ణ, పులి శ్రీను, రోజా, భారతి, శ్రీదేవి, మందుల వెంకటేశ్వర్లు, అంతోటి శ్రీనివాస్, యాదగిరి, మురళి, నల్లమోతు శ్రీనివాస్, మోహన్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, రవీందర్, వెంకటేశ్వర్లు, నగేష్, లింగయ్య, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి రాష్ట్ర కమ్యూనికేషన్ కోఆర్డినేటర్ గా సతీష్ వింజం ...

**ఖమ్మం/ తల్లాడ ఆగస్ట్ 15 (అక్షరంన్యూస్)**



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మీడియా అండ్ కమ్యూనికేషన్ డిపార్ట్మెంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ గా ఖమ్మం కు చెందిన వింజం సతీష్ ను నియమించారు. ఈ మేరకు తెలంగాణకాంగ్రెస్ పార్టీ మీడియా అండ్ కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వింజం సతీష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రామ్మోహన్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతలను తూచా తప్పకుండా నిర్వహిస్తానని ఆయన తెలిపారు.

## మదర్సాలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 15/అక్షరం న్యూస్:**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఇస్లామిక్ మదర్సామదర్సే అబ్బాసియాలో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవవేడు కలను ఘనంగా జరుపుకున్నారు మాజీ జె డ్పిటిసి మస్జిద్ కమిటీల అధ్యక్షుడు షేక్ గ యాజుద్దీన్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిజా తీయగీతాన్ని ఆలపించారు ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిటీసీ షేక్ షేఖావత్ అలీ మా జీ కో ఆప్షన్ సభ్యుడు రఫీక్ ల్యాకత్ అలి రజ్వీ రఫీకుల్లా ఖాద్రీ అహ్మద్ చావుష్ తది తరులు పాల్గొన్నారు



# శేరిలింగంపల్లిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు






**- పాల్గొన్న ఎమ్మెల్యే, కార్పొరేటర్**

**శేరిలింగంపల్లి ఆగస్టు 15 అక్షరం ప్రతినిది:** శేరిలింగంపల్లి డివిజన్ లోని పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం 07:30 గంటలకు శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయ ఆవరణలో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్ రెడ్డి తదితర డివిజన్ల కార్పొరేటర్లతో, జిహెచ్ఎంసి అధికారులతో, పురప్రముఖులతో, సీనియర్ నాయకులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం కార్పొరేటర్ వార్డు కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను కార్పొరేటర్ ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం సుదర్శన్ నగర్ కాలనీ, నెహ్రూనగర్ కాలనీ, గోపినగర్ కాలనీ, ఆదర్శనగర్, ఆదర్శ్ నగర్ కమిటీ హాల్, జెడ్పిహెచ్ఎస్ శేరిలింగంపల్లి, హుడా ట్రేడ్ సెంటర్, మైత్రి హై స్కూల్, ఆక్స్ఫర్డ్ స్కూల్ తారానగర్, జై హనుమాన్ ఆటో స్టాండ్ రైల్వే అండర్ బ్రిడ్జి, అంబేద్కర్ చౌక్ ఆర్జికే, ఎంపీపీఎస్ సురభి కాలనీ, ప్రశాంతి నగర్, బాపునగర్, హనుమాన్ యూత్ బాపునగర్, ఇందిరానగర్, గచ్చిబౌలి స్ట్రీట్ నం.1, స్ట్రీట్ నం 2, చిన్న అంజయ్య నగర్, ఆయా కాలనీలలో స్థానిక నాయకులతో, ప్రజా ప్రతినిధులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. వివిధ కాలనీలలో రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ తిరంగ పతాకావిష్కరణ చేసి గౌరవ వందనం చేశారు.

**స్వాతంత్ర పోరాటంలో మహనీయులను స్మరిస్తూ..**

మన మాతృభూమిని విముక్తి చేయడానికి అవిశ్రాంతంగా పోరాడిన అసంఖ్యాక ధైర్యవంతుల కోసం మన హృదయాలు గర్వంతో, కృతజ్ఞతతో ఉప్పొంగుతున్నాయని అన్నారు. స్వాతంత్ర దినోత్సవం భారతీయ ప్రజల ధైర్య సాహసాలు జట్టుకృషి దృఢమైన స్ఫూర్తిని సూచిస్తుందని అన్నారు. మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, బాలా గంగాధర్ తిలక్, సుభాష్ చంద్రబోస్, లాలా లజపతిరాయ్, సర్దార్ వల్లభాయ్ పటేల్, సరోజినీ నాయుడు, మొదలైన నాయకుల సంకల్పంతో స్వాతంత్ర్య పోరాటాన్ని నడిపి మనకు అద్భుతమైన బహుమతిని అందించిన మహానుభావులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ లోగల పురప్రముఖులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకులు, వార్డ్ మెంబర్లు, యువ నాయకులు, బస్తీ కమిటీ మెంబర్లు, బూత్ కమిటీ మెంబర్లు, కాలనీ అసోసియేషన్ అనుబంధ సంఘ ప్రతినిధులు, మహిళా నాయకురాలు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్ 100 మీటర్ల జాతీయ జెండాతో భారీ ర్యాలీ




**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 15 అక్షరం న్యూస్:** మహాత్మా గాంధీజీ నెహ్రూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భగత్ సింగ్ మొదలగు ఎందరో పోరాటవీరుల బలిదానాల ఫలితంగానే మన దేశానికి స్వాతంత్ర్యం రావడం జరిగింది అన్నారు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ 78 వ స్వాతంత్ర్య దినోత్సవమును పురస్కరించుకుని గురువారం పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యా నికేతన్ లో గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో మహానీయుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం అన్నారు పోరాటవీరుల బలిదానాల ఫలితంగానే మన దేశానికి స్వాతంత్ర్యం రావడం జరిగింది తెలిపారు మనం అంతా వారిని స్ఫూర్తిగా తీసుకొని మన భారత దేశ ఔన్నత్యాన్ని కాపాడే విధంగా ప్రవర్తిస్తూ దేశభక్తి భావాలను కలిగి దేశ సేవలో భాగం కావాలని కోరారు అనంతరం విద్యార్థినీ విద్యార్థుల నృత్యాలు ˘రినీ¯ాయి ముఖ్యంగా మన దేశంలోని వివిధ రాష్ట్రాలలో వివిధ కులవృత్తుల గూర్చి చెప్పే నృత్యం అందరినీ ఆకర్షించింది అనంతరం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులచే 100 మీటర్ల పొడవు కలిగిన జాతీయ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీ పెద్దపల్లి పట్టణంలోని పాఠశాల నుండి మొదలుకొని మజీద్ జెండా కమాన్ సివిల్ హాస్పిటల్ మీదుగా పాఠశాల వరకు సాగింది ర్యాలీ అనంతరం పిల్లలు దేశభక్తి నినాదాలతో కార్యక్రమాన్ని ఉద్వేగభరితంగా మార్చారు వీధుల గుండా సాగిన ర్యాలీని ఆసక్తిగా తిలకించిన పట్టణ ప్రజలు దేశభక్తితో ఉద్విగ్న భరితులు అయ్యారు పట్టణమంతా దేశభక్తి భావన నెలకొంది ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ విజయ్ గాయత్రి డిగ్రీ పిజి కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ గాయత్రి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కుమార్ రజియుద్దీన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు – 15 (అక్షరం న్యూస్):ం** 8వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని లయన్స్ క్లబ్ వేములవాడ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈవేడుకల్లో భాగంగా క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధ్యక్షులు కటకం శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర సంగ్రామంలో ఎంతోమంది వీరులు అమరులయ్యారని, వారి త్యాగాలను స్మరించుకుంటూ ఈ రోజు స్వతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకోవడం చాలా గొప్ప విషయమని అన్నారు.

దేశ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని, నేటి యువత అమరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడుస్తూ దేశ అభివృద్ధి తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో తీగల వేంకటేశ్వర రావు, మారం కుమార్, బాశెట్టి శ్రీనివాస్, వారాల వెంకట కృష్ణ, రామతీర్థపు రాజు, సిరిగిరి చందు, జోగిని శంకర్, కటకం కిషన్, గోలి మహేష్, సామ వీర రమణ, ఎరవెల్లి రాజశేఖర్, నాగరాజు, నరసయ్య, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## దేశం అన్నిరంగాల అభివృద్ధిలో దూసుకుపోతున్నది



**-ప్రపంచదేశాలకు ధీటుగా ఎదిగిన భారత్..**

**-ప్రెస్ క్లబ్ అధ్యక్ష్య ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, అశోక్..**

**పెద్దపల్లి, రూరల్ ఆగస్టు15 అక్షరం న్యూస్:** గడిచిన పదేళ్ళలో దేశం అన్ని రంగాలలో గణనీయమైన అభివృద్ధిని సాధించిందని ప్రజల సహకారం ఉంటే ఇంకా వేగంగా ముందుకు సాగే అవకాశం ఉందని పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష్య ప్రధాన కార్యదర్శి చింతకింది చంద్రమౌళి, నారాయణదాసు అశోక్ అన్నారు. 78వ స్వాంత్ర్య దినోత్సవ వేడుకల సంధర్భంగా ప్రెస్ క్లబ్ లో గురువారం జాతీయ పతాకావిష్కరణ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్రం వచ్చి 78యేళ్ళు పూర్తి చేసుకుందని, భరతమాత ముద్దుబిడ్డల త్యాగాల వల్లనే నేడు స్వేచ్ఛగా తిరగగలుగుతున్నామని అభిప్రాయపడ్డారు. ఆర్థిక, రక్షణ, ఉపాధి, వాణిజ్య, వ్యాపార, విదేశి వ్యహారాల్లో అద్భుతమైన ప్రగతిని సాధించిందని తెలిపారు. ఈ వేడుకల్లో ప్రెస్ క్లబ్ కోశాధికారి బెజ్జంకి నరేష్, సభ్యులు వీరమల్ల విద్యాసాగర్ రావు, ఆరెల్లి మల్లేష్, కొండా లింగమూర్తి యాదవ్, నాగులమల్యాల శివాచారి, దొమ్మటి రాజేష్, పోగుల విజయ్, కలవేన రాజేందర్, సాబీర్ పాషా, జాపతి సంజీవ్, క్రిష్ణ మూర్తి, నాగిశెట్టి శ్రీనివాస్, జిలుకర రమేష్, నగునూరి శ్రీనివాస్, పూరెల్ల శ్రావన్, పంది కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకం ఎగురవేయడంలో నిర్లక్ష్యం



**ములుగు/నూగూరు వెంకటాపురం/ఆగస్టు 15/ అక్షరం న్యూస్:**స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాల యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేయడంలో అధికారులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారు.జాతీయ పతాకం కలిగిన జెండా కర్రకు తాడు చిక్కుకోవ డంతో పతాకావిష్కరణలో ఇబ్బంది కలిగింది. అక్కడే ఉన్న ఓ వ్యక్తి సహాయంతో పతాకం కలిగి ఉన్న కర్రను ఎక్కించి చిక్కుకున్న తాడును తప్పించి జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. జాతీయ పతాకం కలిగిన వున్న కర్ర ఎక్కడాన్ని దేశభక్తులు పలువురు తప్పు బడుతున్నారు. జాతీయ పతాకానికి సైనిక వందనం సమర్పించ కుండా ఎగుర వేయడం జాతీయ పతాకానికి కలిగిన అగౌరవంగా భావిస్తున్నారు.రక్షణ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవ డంలో.. సమయపాలన పాటించడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందారనడానికి నిదర్శనంగా ఈ సన్నివేశం నిలిచింది.ఏండ్ల తరబడి వస్తున్న ఆనవాయితీకి తిలోదకాలు ఇచ్చినట్లయింది. జాతీయ పతాకానికి సైనిక వందనం చేయకుం డానే ఎగురవేయడంలో అధికారులు వ్యవహ రించిన తీరు సరిగా లేదని బహిరంగ వ్యాఖ్యా నాలు వినిపిస్తున్నాయి.ఆవిష్కరణకు ఏర్పాట్లు చేసుకోవడంలో విఫలం చెందారని విమర్శలు వచ్చాయి.మున్ముందు ఇటువంటి లోటుపాట్లు తలెత్తకుండా జాతీయ పతాకానికి అవమానం జరగకుండా అధికారులు వ్యవహరించాలని దేశభక్తులు కోరుతున్నారు.

## ది సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 15/ అక్షరం న్యూస్ :** స్వాతంత్ర్య సాధనలో పోరాడిన మహానీయులందరూ ఆదర్శనీయులని మణికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్లు బిట్లు పద్మారావు, ఆలస్యం నవీన్ కుమార్ అన్నారు. గురువారం మణికొండ అల్కాపూర్ లోని మహాత్మా గాంధీపార్క్ లో భారతదేశ 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజి ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ప్రముఖ హై కోర్ట్ న్యాయవాది ఏ.హనుమంతా రెడ్డి హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ది సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, కౌన్సిల్ ఉప కార్యదర్శి ఉపేందర్నాథ్ రెడ్డి, కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న ప్రముఖుడు దిన్నానంద్, కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు, కార్యదర్శి షేక్ ఆరీఫ్ మొహమ్మద్, కార్యవర్గ సభ్యుడు రామ సుబ్బారెడ్డి, అలకాపురి వాసులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# గచ్చిబౌలి డివిజన్‌లో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**- పలుచోట్ల జాతీయ జెండాను ఆవిష్కరించిన..**

**- కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**

**శేరిలింగంపల్లి ఆగస్టు 15 అక్షరం :** ప్రతినిధి గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి గ్రామం లో గల కమ్యూనిటీ హాల్, మండల ప్రాథమిక పాఠశాలలో, గోపనపల్లి తండా ఆటో స్టాండ్, ఎన్టీఆర్ నగర్, గౌలిదొడ్డి వార్డ్ కార్యాలయం, శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతిపిత మహాత్మాగాంధీ, భరతమాత చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని కోరుకుంటూ ప్రజలందరికీ 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇంత స్వేచ్ఛగా ఉన్నామంటే ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ప్రతిఫలం. అందుకే వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ మనము స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకోవాలి. అలాగే వారి త్యాగాలను వృధా కానివ్వకుండా మన దేశ ఉన్నతికి మన వంతు కృషి చేయాలి. వారు ఎలా అయితే మన దేశాన్ని గొప్పగా చూడాలని కలలు కన్నారో, ఆ కలలను మనమందరం సాకారం చెయ్యాలి. ప్రపంచవ్యాప్తంగా మన దేశ కీర్తిప్రతిష్టలు పెంపొందేలా చెయ్యడం మన బాధ్యత అని మీకు గుర్తుకు చేస్తునను అని అన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ లోనీ రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ వాసులకు, విద్యార్థిని, విద్యార్థులు, స్థానిక నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సీబీఐటీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 15/ అక్షరం న్యూస్ :** భారతదేశం ఎల్లప్పుడూ సహనం, ధైర్యాన్ని ప్రదర్శిస్తుందని సీబీఐటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీవీ నరసింహులు అన్నారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా సిబిఐటి కళాశాల ప్రాంగణంలో భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంజిఐటి, సిబిఐటి సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సీబీఐటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీవీ నరసింహులు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంజిఐటి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జిసిఎమ్ చంద్రమోహన్ రెడ్డి, ఈ ఉత్సవానికి వివిధ విభాగాధిపతులు, డైరెక్టర్స్, సలహాదారులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ మున్సిపాలిటీలో కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 15/ అక్షరం న్యూస్ :** మణికొండ మున్సిపాలిటీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా మణికొండ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ జండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మేనేజర్ శ్రీధర్, డీఈ దివ్య జ్యోతి, ఏఈఈ సంజయ్, ఇతర మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్నగర్ 'ఏ' బ్లాక్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి ఆగస్టు 15 అక్షరం ప్రతినిధి:** కొండాపూర్ డివిజన్ పరిధిలో గల శ్రీరామ్ నగర్ లో 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందుకు ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, షేక్ చాంద్ పాషా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కే. శివకుమార్, అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని జెండా పండుగను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్, రవీంద్రనాథ్ ఠాగూర్ ఇంకా మహా మహా నాయకులు ఇంగ్లీష్ వాళ్ళతో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి మన దేశానికి స్వాతంత్రం తెచ్చారు, మనము కూడా వారి స్ఫూర్తితో ప్రతి ఒక్కరం సోదర భావంతో ఉండాలని అన్నారు. శ్రీరామ్నగర్ 'ఏ' బ్లాక్ లోని సమస్యలను ప్రతి ఒక్కరము సమయస్ఫూర్తితో పరిష్కరించుకోవాలని, అందుకు ఎమ్మెల్యే మనకు సహాయ సహకారాలు అందిస్తున్నారని వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 15/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7 వ డివిజన్ లో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ప్రధానంగా సన్ సిటీ, పీఎన్టీ కాలనీ, రాధానగర్, పద్మ శ్రీ హిల్స్, తిరుమల గార్డెన్స్, నర్సారెడ్డి కాలనీ సభ్యులతో కలిసి జెండాను ఆవిష్కరించారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 15/ అక్షరం న్యూస్ :** నేటి యువత నాటి స్వాతంత్ర్య ఉద్యమం గురించి అవగాహనను పెంచుకోవాలని మణికొండ మున్సిపాలిటీ 19 వ వార్డు కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మణికొండ మున్సిపల్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా మణికొండ స్టమక్ కాలనీ, ఆర్కే సర్కిల్ లో జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. మణికొండ 19వ వార్డు కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి పాల్గొని ప్రత్యేకంగా జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పోలీస్ అకాడమీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 15/ అక్షరం న్యూస్ :**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంచార్జ్ జాయింట్ డైరెక్టర్ డి.మురళీధర్ హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక దేశం గాని, ప్రాంతం గాని అభివృద్ధి చెందాలంటే అక్కడ శాంతి భద్రతలు సక్రమంగా ఉండాలన్నారు. ఆ భాద్యతలు మన పోలీసులపైనే ఉందన్నారు. ఈ వేడుకల్లో ట్రైనీ సబ్ ఇన్స్పెక్టర్ లు పరేడ్ నిర్వహించారు. ఎఆర్ డిఎస్పీ సత్యనారాయణ కమాండర్ గా వ్యవహరించారు. ఉన్నతాధికారులు పిల్లలకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ వేడుకల్లో పోలీస్ అకాడమీ ఇంచార్జ్ జాయింట్ డైరెక్టర్ డి.మురళీధర్ ఐపిఎస్, డిప్యూటీ డైరెక్టర్లు నర్మద, సునిత మోహన్, వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు సుదర్శన్, వెంకట్‌రావు, ప్రసాద్, వేణుగోపాలరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రమణ, భూపాల్, శ్రీనివాస్‌లు, ఇండోర్, ఔట్డోర్ ఫ్యాకల్టీ, ట్రైనీ మహిళా కానిస్టేబుళ్లు, అకాడమీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి గర్భగుడి దర్వాజా నిర్మాణం పూజా కార్యక్రమం







**ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 15 (అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామంలో ముదిరాజుల ఆరాధ్యదయమైన పెద్దమ్మతల్లి నూతన ఆలయ నిర్మాణంలో దర్వాజ పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించి దర్వాజను పెట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా డైరెక్టర్లు రాయిళ్ల రాజేశం ముదిరాజ్ చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు వీర వేణ రాజ్ ముదిరాజ్ ఆదరయ్యారు అదే విధంగా గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపిటిసి రెడ్డి శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ వంగ శ్రీనివాస్ మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు అంబాల కొమురయ్య మాజీ బిజెపి మండల అధ్యక్షులు శనిగరపు రమేష్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్టల అంజయ్య ముదిరాజ్ ఉపాధ్యక్షులు బండారి రాము ముదిరాజ్ కార్యదర్శి సొప్పరి సంపత్ ముదిరాజ్ డైరెక్టర్ అక్కల సుధాకర్ ముదిరాజ్ పిట్టల సత్యనారాయణ ముదిరాజ్ రెడ్డి రాజమల్లు ముదిరాజ్ పిట్టల సదయ్య ముదిరాజ్ పల్లె కుమార్ స్వామి ముదిరాజ్ సిలువేరు రాజేందర్ ముదిరాజ్ తో పాటు ముదిరాజ్ కుల పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవం వేడుకలు







**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ అధికారులు**

**ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 15(అక్షరం న్యూస్):** 78వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయాలపై రెపరెపరాడిన మువ్వన్నెల జెండా ఈ నేపథ్యంలో మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన అధికారులు ఓదెల తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో తాసిల్దార్ బి యాకన్న మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ఎంపీడీవో జి తిరుపతి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణంలో ప్రధాన వైద్యాధికారి

డాక్టర్ సాయబెజీ కాన్ మండల విద్యా అధికారి కార్యాలయంలో. మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య ఐకెపి కార్యాలయంలో ఎమ్మెస్ అధ్యక్షురాలు రజిత ఇరిగేషన్ కార్యాలయంలో ఇరిగేషన్ డీ ఈ భాస్కర్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై జి అశోక్ రెడ్డి. సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి వ్యవసాయ శాఖ కార్యాలయావరణంలో వ్యవసాయ శాఖ అధికారి రాంబాబు ఓదెల మల్లికార్జున స్వామి ఆలయ ఆవరణంలో. చైర్మన్ మేకల మల్లేష్ యాదవ్ తో పాటు వివిధ ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివిధ గ్రామాలలో పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారులు మరియు కార్యదర్శులు జెండాల ఆవిష్కరించారు ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో తాసిల్దార్ బి యాకన్న విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గంట రాములు ఎంపీఓ షబ్బీర్ భాష తాసిల్దార్ కార్యాలయం రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహేష్ రమేష్ జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్ మండల పరిషత్ కార్యాలయం పనిచేసే అధికారులు సీనియర్ రికార్డ్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు ఏఈఓ ఈసీ శ్వేత సిస్టమ్ ఆపరేటర్ వైద్య కేంద్రం సిబ్బంది స్థానిక పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ సుధాకర్ కానిస్టేబుల్ రాజు రాజేందర్ ఐకెపి లతా మంగేశ్వరి పవన్ కుమార్ భవాని విజయ. మల్లయ్య మారెల్లి శ్రీనివాస్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉచిత వైద్య శిబిరం





**- పాల్గొన్న మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 15/ అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన ఉత్సవాల్లో కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సానిటేషన్ సిబ్బందికి రినోవా సెంచరి హాస్పిటల్ లంగర్ హౌస్ తో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ మేరకు కార్యక్రమంలో పాల్గొని శానిటేషన్ సిబ్బందికి బీపీ, డయాబెటిక్, హృదయ సంబంధిత ఈసీజీ, 2డీ- ఎకో పరీక్షలు చేయించారు. ఈ కార్యక్రమంలో 10, 12 వ డివిజన్ కార్పొరేటర్లు ప్రశాంత్ నాయక్, ముద్దం రాము, మేనేజర్ మంజులత, డీఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, ఎస్సై నరేష్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, మెప్మా ఆర్‌పీలు, శానిటరీ జవాన్లు, స్వీపర్లు, మెడికల్ హెల్త్ క్యాంప్ టీం సభ్యులు రినోవా హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ జవహర్ కార్డియాలాజీ, శ్రీలత మేనేజర్, మీడియా కో ఆర్డినేటర్, ఎల్3 (లైఫ్ లైన్ లీడ్) డాక్టర్ గంగరాజు, డాక్టర్ నాగార్జున, డాక్టర్ పోషన్, టెక్నీషియన్లు పాల్గొన్నారు.

## నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 15/ అక్షరం న్యూస్ :** నార్సింగి మునిసిపాలిటిలో స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం ఎందరో మహానుభావుల కృషి వల్ల సిద్ధించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లక్ష్మీ ప్రవల్లిక, వి.విజేత, ఆదిత్యా రెడ్డి, నరేష్, కో ఆప్షన్ మెంబెర్స్, మున్సిపల్ కమిషనర్ టి. కృష్ణ మోహన్ రెడ్డి, మేనేజర్ యోగేష్, ఏఈ శ్రీనివాస్, ఆర్ఐ అఖిల్, మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**- విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేసిన పూర్ణచందర్ రావు**



**శేరిలింగంపల్లి ఆగస్టు 15 అక్షరం ప్రతినిధి:** విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేసిన పూర్ణచందర్ రావు కూకట్ పల్లి జిల్లా ప్రజా పరిషద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు మోదుగ పూర్ణచందర్ రావు' సీక్రెట్స్ అఫ్ ఇంగ్లీష్' పుస్తకాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్ రెడ్డి, డా.టి.జాహ్నవి, టి.శ్రీనివాస్ రావు,శివశంకర్ లతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, విద్య నేర్పిన గురువులు, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు.

## జాతీయ జెండా ఎగారావేసిన ఎస్సై కొండా విజయ్



**మద్నూర్ / ఆగస్టు 15 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** మద్నూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో జాతీయ జెండాను ఎస్సై కొండా విజయ్ ఎగారావేయడం జరిగింది. గురువారం రోజున 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. జెండా కార్యక్రమం లో ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు. స్టేషన్ కు వచ్చిన వారికి ఎస్సై కొండా విజయ్ మిఠాయిలు, అరటి పండ్లు, టి. అందించి స్నేహ పూరిత వాతావరణం కల్పించారు. జెండా కార్యక్రమం నిర్వహించే ప్రాంగణం త్రివర్ణ కలరు తో కలిగినటువంటి బెలూన్ లు అందరికి ఆకార్షితుగా ఏర్పాడటం జరిగింది. ఉమ్మడి మండల ప్రజలకు స్నేహ పూరిత వాతావరణం కల్పించి పోలీస్ విభాగం ద్వారా సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు. చట్టాలను అందరు గౌరవించి పోలీస్ సిబ్బందికి సహాకారాలు అందించాలని కోరారు. యువత మంచి మార్గాన్ని ఎన్నుకోవాలని పోటీతత్వ పరీక్షలకు సిద్ధంగా ఉండి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఉజ్వల భవిష్యత్తును ఏర్పార్చుకోవాలని కోరారు. యువత సామజిక, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని నలుగురికి సహాకారాలు అందించాలని కోరారు. సమస్యలు ఉన్న నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయాలనీ కోరారు.

## ఉత్తమ తహసీల్దార్ అవార్డు అందుకున్న ముజీభోద్దీన్



**మద్నూర్ /ఆగస్టు 15 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** రాష్ట్ర సరిహద్దు మండలంలో మండల ప్రజలకు అందుబాటులో ఉండి తహసీల్ కార్యాలయం ద్వారా సేవాలు అందిస్తున్న ముజీభోద్దీన్ కు కలెక్టర్ చేతుల ద్వారా ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకోవడం జరిగింది. గురువారం రోజున 15 ఆగస్టు నాడు కామారెడ్డి జిల్లా కలెక్టరెట్ కార్యాలయ ఆవరణలో మద్నూర్ తహసీల్దార్ ముజీభోద్దీన్ కు ఉత్తమ తహసీల్దార్ అవార్డు ప్రశాంసాలు అందుకోవడం జరిగింది. తహసీల్దార్ తో పాటు కార్యాలయంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న హన్మాండ్లు కు కూడా ఉత్తమ సేవాలు అందించడం తో ఆయనకు కూడా ఉత్తమ అవార్డు అందించడం జరిగింది. తహసీల్దార్ ముజీభోద్దీన్ కు మండల వాసులు శుభాకాంక్షలు తెలుపుతూ అయన అందిస్తున్న సేవాలను కొనియాడారు. కార్యాలయ సిబ్బంది కూడా శుభాకాంక్షలు తెలిపారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**శేరిలింగంపల్లి ఆగస్టు 15 అక్షరం ప్రతినిధి:** 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వివిధ ఆటో స్టాండ్ అడ్డాల దగ్గర ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే చందు యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ 78వ శుభాకాంక్షలు తెలుపుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత పాలిస్తున్న ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తున్నారని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టాల వల్ల సామాన్యునికి ఎలాంటి లాభం లేదని అన్నారు రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన పథకం ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తానని సంవత్సరానికి 12,000 ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు అవుతున్న నేపథ్యంలో పథకాలు అమలు చేయడం లేదని అన్నారు. శేర్లింగంపల్లి ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు తుపాకుల రాములు, ఏఐటీయూసీ నాయకులు కే కాసిం, టి కృష్ణ, ఆటో యూనియన్ నాయకులు, కార్యకర్తలు తదిరదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 15(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండలంలోని విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, ప్రైవేట్ సంస్థల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ముందుగా మండల తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ముల్కనూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో, గ్రామ ప్రత్యేక అధికారి వీరేశం, ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై సాయిబాబు, వంగర పోలీస్ స్టేషన్ లో ఏ ఎస్ ఐ ప్రకాష్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో అఫ్జల్ పాషా, ఎంఈఓ కార్యాలయంలో వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ స్వరూప, ముల్కనూర్ కో-ఆపరేటివ్ రూరల్ బ్యాంక్ లో సంఘం అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలో ఆలయ ఈవో కిషన్ రావు, భరతమాత మండల సమైక్యలో ఏపిఎం దేవానంద్, వంగర గురుకుల విద్యాలయంలో ప్రిన్సిపల్ అఫ్రీన్ సుల్తానా, కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఎస్ ఓ జ్యోతి, ముల్కనూర్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించి గీతాలాపన చేశారు.ఎందరో మహానుబావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. దేశానికి త్యాగమూర్తుల చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివన్నారు.

# ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆర్థిక సహకారం





**మద్నూర్ / ఆగస్టు 15 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి ఉన్నత మార్కులు సాధించిన ప్రథమ, ద్వితీయ, తృతీయ విద్యార్థులకు ఆర్థిక సహకారం గ్రామ ప్రథమ దాత శ్రీకుమార్ సెట్ ఇనాని చెక్కులు అందించారు. గురువారం రోజున 15 ఆగస్టు నాడు మద్నూర్ కేంద్రంలోని ఇనాని సెట్ కుటుంబ సభ్యులు గ్రామ పంచాయతీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల, గురుకుల విద్యాలయంలో జెండా కార్యక్రమం లో పాల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శ్రీకుమార్ ఇనాని ఇంటర్ సెకండ్ ఇయర్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు 1) మల్లిక (బైపీసీ, 895/1000), 2)సుజాత (బైపీసీ, 843 - 1000), 3)పండరి (సి ఈ సి, గ్రూప్ లో 760/1000), 4) సింధు (ఎంపిసి గ్రూప్ 675/1000) మార్కులు సాధించిన విద్యార్థులకు శ్రీకుమార్ ఇనాని ఆర్థిక సహకారం అందించడం జరిగింది. సమావేశంలో శ్రీకుమార్ ఇనాని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కాలేజీకి వచ్చే విద్యార్థులు ప్రతి రోజు కాలేజీకి వచ్చి లెక్చరర్లు చెప్పే పాఠాలను ఇష్టం తో, క్రమ శిక్షణ తో వినాలని తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో ప్రవేటు కంటే దిటుగా విద్యా బోధన అందించడం జరుగుతుందని తెలిపారు.

మంచిగా చదివి పోటీతత్వ పరీక్షలకు అలవాటు ఏర్పార్చుకొనే అలవాటు ఏర్పార్చుకోవాలని కోరారు. పరీక్షలకు భయపడకుండా మనోధైర్యం తో ప్రశాంతమైన వాతావరణం లో పరీక్షలు వ్రాసి మంచి మార్కులు సాధించాలని కోరారు. ఇనాని సెట్ కుటుంబం మద్నూర్ గ్రామానికి మంచి సంబంధాలు ఉన్నాయి. గ్రామ అభివృద్ధి కొరకు ఇనాని సెట్ ప్రభుత్వ ఆసుపత్రి కొరకు 5 ఎకరాలు, గురుకుల విద్యాలయం కొరకు 5 ఎకరాలు, ప్రభుత్వ జూనియర్ కళశాలకు 2 ఎకరాలు భూమి విరాళం అందించి విద్యా, వైద్యం కొరకు ఎనలేని కృషి చేయడం జరిగిందని తెలిపారు.

ప్రతి సంవత్సరం ఇనాని కుటుంబ సభ్యులు 15 ఆగస్టు, 26 జనవరి కు జెండా కార్యక్రమంలో పాల్గొని సామజిక సేవాలు అందించడం జరుగుతుంది. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగ్ ఇనాని కుటుంబ సభ్యులకు శాలువా, పూలమాల వేసి విద్యార్థుల సమక్షంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. కాలేజీ విద్యార్థులకు శ్రీకుమార్ ఇనాని తీపి పదార్థాలు పంచడం జరిగింది. అలాగే గురుకుల విద్యాలయంలో శ్రీకుమార్ ఇనాని అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఆర్థిక సహకారం అందించి మిగతా విద్యార్థులు కూడా పోటీతత్వ లక్షణాలు ఏర్పార్చుకొని అత్యధిక మార్కులు సాధించాలని కోరారు.

# మెనూర్ ప్రభుత్వ పాఠశాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**మద్నూర్ / ఆగస్టు 15 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉదయం నుండి పాఠశాల విద్యార్థులు క్రమ శిక్షణ తో పలు విధుల గుండా ర్యాలీ నిర్వహించి గ్రామ ప్రజలకు ఆకర్షణ ఏర్పడ్డారు. పాఠశాల ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, మాజీ సర్పంచులు, యువత, సామజిక సేవాకులు తదితరులు పాల్గొన్నారు. హెడ్ మాస్టర్ రాజా ప్రసాద్ గౌడ్ జాతీయ జెండాను ఎగురావేసి విద్యార్థులు జనగణమన గీతాన్ని పాడటం జరిగింది. పాఠశాలలో విద్యార్థులకు తీపి మిఠాయిలు పంచడం జరిగింది. కేనరా బ్యాంకు మేనేజర్ 5 గురు విద్యార్థులకు చెక్కులు అందించడం జరిగింది. పాఠశాల విద్యార్థులు బ్యాంకు మేనేజర్ సంతోష్ కు శాలువా తో సన్మానం చేశారు. సభలో హెడ్ మాస్టర్ రాజా ప్రసాద్ గౌడ్ విద్యార్థులకు స్వతంత్ర దినోత్సవం విశిష్టత విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. విద్యార్థులు మంచిగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలలో స్థిరపడాలని, ఉపాధ్యాయులు చెప్పే పాఠ్య పుస్తక జ్ఞానాన్ని క్రమ శిక్షణ, అభిరుచి, ఇష్టం తో , శ్రద్ధ పూర్వకంగా మంచి భావం తో పాఠాలను విని అర్థ గ్రహీతం చేసుకొని జ్ఞాన లబ్ధితో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రుల పేరు ప్రకృత పాఠశాల పేరును నిలబెట్టాలని కోరారు. ఇప్పటి వరకు చాలా మంది ఎక్కువ శాతం ఉద్యోగస్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్య నేర్చి ఉపాధ్యాయుల యొక్క సూచనలు, సలహాలను పాటించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి నేడు కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో జీవితాన్ని గడపడం జరుగుతుందని తెలిపారు. పాఠశాల నుండి వెళ్లి ఇంటి వద్ద హోమ్ వర్క్ కు సమయాన్ని కేటాయించి ఉపాధ్యాయులు ఇచ్చినటువంటి హోమ్ వర్క్ పూర్తి చేసుకొని పాఠనం మొదలు పెట్టాలని కోరారు. తల్లిదండ్రులు కూడా ఇంటి వద్ద పిల్లలపై ప్రత్యక దృష్టి పెట్టి వారి యొక్క భవిష్యత్తుకు ఉజ్వలంగా ఏర్పడే విధంగా ఇంటి వద్ద చదువు కు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు విట్టల్ గురూజీ, నిజమోద్దీన్, జుబ్రే సురేష్, రైస్ ఖాన్, జూబ్రే సంజీవ్ , సాయి బాబా కామట్ వార్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం సభ్యులు హెడ్ మాస్టర్ రాజా ప్రసాద్ గౌడ్, హన్మంత్ రావు, భీమ్ రావు, బన్సీ, డి. సాయిలు, బి. సాయిలు, కాశిరాం (పి.ఈ. టి ) , శారదా, పద్మ, మునిరిస్సా , గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**ములుగు/నూగూరు వెంకటాపురం/ఆగస్టు 15/ అక్షరం న్యూస్:** మండల వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడు కలు ఘనంగా జరిగాయి.ప్రభుత్వ కార్యాల యాలు,ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు,రాజ కీయ పార్టీల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మువ్వ న్నెల జెండాను రెప రెప లాడిస్తూ పాఠశాలల విద్యార్థులు ప్రధాన రహదారిపై ప్రదర్శన చేశారు.అమరవీరులను స్మరించుకుంటూ స్వతంత్ర భారత్ కి జై అంటూ నినదించారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాల యంలో తహశీల్దార్ లక్ష్మీ రాజయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. బ్రిటిష్ సైన్యంపై పోరాటాలు చేసి ప్రాణ త్యాగా లను చేసి భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని అందించిన మహానుభావుల అమరత్వాన్ని, త్యాగనిరతిని,బావి తరాలకు తెలిసేలా కృషి చేయడం మనందరి బాధ్యత అన్నారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్,ఐసిడిఎస్



కార్యాలయంలో సిడిపిఓ ముత్తమ్మ,అటవీ శాఖ లో సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసరావు,పశుసంవర్ధక శాఖలో అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్ వేణు,సహకార పరపతి సంఘం లో అధ్యక్షులు చిడెం మోహనరావులు జాతీయ జెండా ఎగురవేశారు.. మరియు ఆటో వర్కర్స్ యూనియన్,కాంగ్రెస్, సిపిఐ బిఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో గంపా రాంబాబు,సయ్యద్ హుస్సేన్,తోట మల్లికార్జునరావులు జాతీయ జెండాను ఎగురవేశారు.

# ప్రశాంత్‌నగర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**శేరిలింగంపల్లి ఆగస్టు 15 అక్షరం ప్రతినిధి :** శేరిలింగంపల్లి డివిజన్ ప్రశాంత్ నగర్ కాలనీ లో కాలనీవాసులు నిర్వహించిన స్వాతంత్ర దినోత్స వ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ప్రశాంత్ నగర్ కాలనీ వాసులకు మరియు దేశ ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. ఎంతోమంది భరతమాత ముద్దుబిడ్డలు తన ప్రాణాలను సైతం అడ్డుగా పెట్టి మనకు బ్రిటిష్ వాళ్ళ అరాచకాల నుండి అన్యాయాల నుండి అక్రమాల నుండి మనకు స్వాతంత్ర్యం తెచ్చి పెట్టారు. స్వాతంత్ర్యం అనగా స్వేచ్ఛ , బానిసలుగా బతికే మనము భారతదేశంలో ఉన్న ప్రతి పౌరుడు గర్వంగా చెప్పుకునేది స్వాతంత్ర దినోత్సవం. శాంతి అహింస ఆయుధాలుగా మనం ఈ స్వాతంత్ర దినోత్సవాన్ని సాధించుకున్నాం. బంగ్లాదేశ్లో హిందువుల మీద అరాచకాలను వెంటనే ఆపేయాలి. అక్కడి ప్రభుత్వం హిందువుల మీద దాడులు జరగకుండా చూసుకోవాలి. ఎవరైతే హిందువుల మీద దాడి చేస్తున్నారో వాళ్ళని కఠినంగా శిక్షించాలి. ఈ హిందువుల మీద ఇంత దారుణంగా హింసిస్తున్నటువంటి దుర్మార్గులని శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. దేశంలో ఉంటూ దేశాన్ని నాశనం చేసే దుర్మార్గులని సహించేది లేదు, వాళ్లకు తగిన బుద్ధి చెప్పాలిపోరాట పటిమతోనే దేశానికి స్వాతంత్రం వచ్చిందిదేశంలో ఉన్న మనందరం ఐక్యమత్యంగా ఉండి అవసరమైతే దేశం కోసం ప్రాణాన్ని సైతం అర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య యాదవ్, సంగారెడ్డి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు పెరుగు ఐలేష్ యాదవ్, ఉపాధ్యక్షులు రాయుడు, మణికంఠ, శ్రీనివాస్ దాసోజు అడ్వకేట్ జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర రెడ్డి వైస్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్ పార్థసారథి రవి బాబుకుట్టెన్ రమేష్ బబ్బులు ప్రసాద్, వినోద్, ప్రశాంత్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ పెద్దలు, మహిళలు, యువజన నాయకులు, విద్యార్థులు, చిన్నారులు పాల్గొని స్వతంత్ర దినోత్సవం శు భాకాంక్షలు తెలియజేశారు.

## ఏసిసి సిమెంట్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**హైదరాబాద్/ ఆగస్టు.15 /అక్షరం న్యూస్:** అదానీ సిమెంట్ ఎసిసి హైదరాబాద్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవవాన్ని పురస్కరించుకుని ఎసిసి సిమెంట్ ఉద్యోగులు మరియు ఛానెల్ భాగస్వాములు మరియు విలువైన వినియోగదారులు మరియు ప్రభావశీలుల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎసిసి సిమెంట్ ఉద్యోగులు ఆర్టి.ఎస్.ఎం ఏడుకొండలు, ఆర్టి.ఎస్.ఎం .కృష్ణ, సీడీఎం ఆరిఫ్ షేక్, ఏ.ఎస్.ఎం ఆదిల్ అహ్మద్ , ముఖ్య డీలర్ మాక్స్ అసోసియేట్స్ సభ్యులు తౌసీఫ్ నజీర్, టి.ఎస్.ఈ ఆతీక్, ఈసందర్భంగా ఎక్స్ట్రా స్ట్రాంగ్ ధమాకా స్కీమ్‌లో భాగంగా వినియోగదారులకు అద్భుతమైన బహుమతులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎసిసి ఉద్యోగులు మాట్లాడుతూ ఎసిసి సిమెంట్ భాగస్వాములు షామా బిల్డింగ్ మెటీరియల్ , అల్ సఫా ట్రేడర్స్ ,న్యూ నా ట్రేడర్స్ , మెట్రో సేల్స్ డిపో ఈ కార్యక్రమంలో పాల్గొని అద్భుతంగా విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారని, మా భాగస్వామ్య లక్ష్యాలకు వారి మద్దతు మరియు నిబద్ధతను మేము అభినందిస్తున్నామన్నారు.

# కులగణనపై కాలయాపనచేస్తున్న కాంగ్రెస్ సర్కార్




**- తెలంగాణబీసీసంక్షేమసంఘం రాష్ట్ర అధ్య క్షుడు: ఎర్ర సత్యనారాయణ**

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు15/అక్ష రంన్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసంచేస్తూ కులగణనపై కాలయాపన చేస్తుందని తెలంగాణ బీసీసంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షుడుఎర్ర సత్యనారాయణ ఆ రోపించారుగురువారంఎల్లారెడ్డి పట్టణ కేం ద్రంలోని వికెవి పంక్షన్ హాల్ లో జిల్లా బి సి సంక్షేమసంఘం అధ్యక్షుడు చింతల శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినబిసి కార్యవర్గ సమావేశానికి ఆయనముఖ్యఅతిథిగాహా జరయ్యారుఈ సందర్భంగాఆయన మా ట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులుఅధికా రంలోకి రావడానికి ముందు కులగనన చే పట్టి బీసీలకు42 శాతం రిజర్వేషన్ ప్రకటిం చి స్థానిక సంస్థలఎన్నికలు నిర్వహిస్తామని అన్నారని దీనితోపాటు బీసీల కొరకు సబ్ ప్లాన్ తదితర అంశాలనుఆరునెలల్లో పరి ష్కరిస్తామని వాగ్దానం చేసి ఆరు నెలలు గడిచినా దీనిపై స్పందించడం లేదని ఆరో పించారు కాంగ్రెస్ బిజెపి నాయకులు కలిసి బీసీలను మభ్యపెడుతున్నారనిఆగ్రహం వ్యక్తం చేశారు తమిళనాడులాగా తమ రా ష్టంలో కూడాకులగనన చేస్తామని అధికా రంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంఇప్పుడు కుల గణన పక్కనపెట్టి స్థానిక సంస్థల ఎన్ని కలకు పోవడమేమిటని ఆయన ప్రశ్నించా రు కులగణనచేయకుండా 42శాతం రిజ ర్వేషన్లు ప్రకటించకుండాఎన్నికలకు వెళ్తే బీసీలు గ్రామస్థాయినుంచి పోరాటం చేసి ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరిం చారు కాంగ్రెస్ ప్రభుత్వం కేవలంకాలయాప న చేస్తుందే తప్ప బీసీల పట్ల ఆపార్టీకి చిత్త శుద్ధిలేదని ఆరోపించారుకామారెడ్డి జిల్లాలో బిసిలను చైతన్యం చెయ్యడానికే ఈసమా వేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు అన్ని హక్కులుఅధికారాలు కొన్ని కులాల వారికే పరిమితమయ్యాయని రాష్ట్రంలోదేశంలో అగ్రకులాధిపత్యమే కొనసాగుతుందని ఆ వేదన వ్యక్తం చేశారు స్వతంత్ర ఉద్యమ కా లంలో కూడా సమాజానికి అన్ని రకాలుగా బిసిలను దూరంగా ఉంచారని సెక్యులరి జం డెమోక్రసీలాంటివి భారత రాజ్యాంగా నికి లోబడి వున్నాయని ఆయన గుర్తు చే శారుడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ద్వారానే అ ణగారిన కులాల్లో చైతన్యం రావడంతోమూ డు రకాలరిజర్వేషన్లు ఏర్పాటుచేయబడ్డా యని ఆయన గుర్తు చేశారు రిజర్వేషన్లు అ మలు కావాలంటే బీసీలు ఎన్నికలో తప్ప కుండా పోటీ చేయాలని సూచించారు అ నంతరం రాష్ట్రఉపాధ్యక్షుడు కాముని సు దర్శన్ నేత మాట్లాడుతూ క్రమశిక్షణకుమా రుపేరుగా బీసీలు నిలుస్తున్నారని అన్నారు.

జాతీయఅధ్యక్షుడైన ఆర్ కృష్ణయ్యను తా ను గురువుగా భావించి ఆయన అడుగు జాడల్లోనే నడుస్తూ బీసీలందరిని పార్టీలక తీతంగా బిసి మూమెంట్ గా ముందుకు తీ సుకెళ్లడానికి అక్కచెల్లెళ్లను తమ్ముళ్లను ముందుకు నడిపించేప్రయత్నం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు బీసీలు ఒకరికొకరు సహాయ సహకారాలు అందిస్తూ తమలో చైతన్యంతేవడానకి ప్రతి ఒక్కరూ కృషిచే యాలని కోరారుచట్టసభలలోబీసీల వాటా ను లేవనెత్తాలంటే బీసీలుసామాజికంగాను రాజకీయంగానుఎదగాలనిఅన్నారు గ్రామా ల్లో బీసీలతో సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామ స్థాయిలో రాజకీయంగా గెలుపు సా ధించాలని ఆయన సూచించారు అనంత రం జిల్లాఅధ్యక్షుడు చింతలశంకర్ మాట్లా డుతూ చిన్న స్థాయి నుంచి జిల్లా స్థాయి వ రకు తాను ఎదిగానని సంఘాన్ని ముందు కు తీసుకెళ్లడానికి తన వంతు కృషి చేస్తా నని తెలిపారు.

బీసీలు ప్రతి ఒక్కరూ తమ ప్రయత్నాలు చేస్తూరాజకీయంగా ముందు కు సాగాలని ఆయన కోరారు కామారెడ్డి జి ల్లాలో బీసీల ప్రయోజనాల కొరకు ఎన్నో కా ర్యక్రమాలు చేపట్టినట్లు ఆయన గుర్తు చేశా రు వెనుకబడిన బీసీల అభ్యున్నతికి జిల్లా అధ్యక్షుడిగా జాతీయ బీసీనాయకులను క లిసి బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి వివరించినట్లు తెలిపారు బీసీల కొర కు రాష్ట్ర నాయకులైన కాముని సుదర్శన్ నేతతో సంప్రదించి ముందుకెళ్తానని గ్రామ స్థాయిలో బీసీలను బలోపేతం చేయడమే తన కర్తవ్యమని ఆయన అన్నారు బీసీల డిక్లరేషన్ కొరకు భవిష్యత్తులో ఎలాంటి పో రాటానికైనా సిద్ధమేనని అన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు మం జుల బీసీ నాయకులు కురుమ సాయిబా బా కుశలకంటి సతీష్ బిట్ల సురేందర్ అజ య్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య పోరాటంలో ముస్లింలు చేసిన ప్రాణత్యాగాలు విస్మరించబడింది



**- స్వాతంత్ర్య పోరాటంలో ముస్లిం మహిళల పాత్ర వెలకట్టలేనిది**
**- అల్ ఈదారతుల్ ఇస్లామీయ స్కూల్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**భద్రాద్రి జిల్లా/ లక్ష్మీదేవిపల్లి /ఆగస్టు.15/ అక్షరం న్యూస్:** స్వాతంత్ర్య పోరాటంలో ముస్లింలు చేసిన ప్రాణత్యాగాలను నేటి సమాజంలో విస్మరించబడిందని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అల్ ఈదారతుల్ ఇస్లామీయ స్కూల్ విద్యార్థులు చేసిన ప్రసంగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణ లక్ష్మీదేవిపల్లి మండలంలోని అల్ ఈదారతుల్ ఇస్లామీయ స్కూల్ లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ప్రధానఉపాధ్యాయుడు అబుల్ కాలం రషీద్, ముఖీత్ జావిద్, పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని అలపించి , విద్యార్థులు చేసిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పిల్లలు ప్రసంగాలు పలువురిని ఆకట్టుకున్నాయి . ఈ సందర్భంగా విద్యార్థులు ప్రసంగిస్తూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం దాని చరిత్రలో ఒక కీలకమైన క్షణమని, ఇది అన్ని వర్గాల వ్యక్తుల ఐక్యత మరియు అంకితభావంతో గుర్తించబడిన ప్రయాణమని, ఈ స్వాతంత్ర్య పోరాటంలో చురుకుగా పాల్గొన్న అనేక వర్గాలలో ముస్లింలు కూడా ఒకరని, పోరాటంలో వారి పాత్ర కొన్నిసార్లు విస్మరించబడినప్పటికీ లేదా తక్కువగా నొక్కిచెప్పబడినప్పటికీ, భారతదేశ స్వాతంత్ర్యం కోసం ముస్లింలు చేసిన ముఖ్యమైన సహకారాన్ని గుర్తించడం మరియు జరుపుకోవడం చాలా ముఖ్యమన్నారు.

బ్రిటీష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా వీధుల్లో పోరాడిన వందల మరియు వేల మంది భారతీయ ముస్లింల పేర్లను లెక్కించడం అసాధ్యమని, స్వాతంత్ర్య పోరాటంలో ముస్లిం మహిళల పాత్ర తరచుగా తక్కువగా అంచనా వేయబడుతుందని, అమ్మా, బేగం హజ్రత్ మహల్ మరియు అరుణా అసఫ్ అలీ వంటి వ్యక్తులు అపారమైన ధైర్యం మరియు అంకితభావాన్ని ప్రదర్శించారని, స్వాతంత్ర్య కారణాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి నిరసనలు, కవాతులు మరియు రాజకీయ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొన్నారని, భారతదేశ స్వాతంత్ర్యం కోసం జైలులో తన 95 సంవత్సరాల జీవిత%శీ% లో45 ఏళ్ళు జైలు లో గడిపిన గొప్ప జాతీయవాది సరిహద్దు గాంధీ ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్ గురించి నేటి తరం విద్యార్థులకు తెలుసుకోవాల్సి ఉందని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అల్ ఇదారతుల్ ఇస్లామీయ ప్రిన్సిపల్ ఖాళీల్ బాద్యులు ఎస్.కె.అఫ్జల్ అలీ , అబ్దుస్ సలాం ,అబ్దుల్ ముఖీత్ జావిద్ సతే, తౌహీద్ ,షబ్బీర్, అబ్దుల్ అలిమ్ అజర్ సలఫీ, అహ్మద్ , రహిమున్నిసా , అస్మా , షాహీన్ , రియా తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో జెండా పండుగ



**అక్షరంన్యూస్:** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ ఆదర్శ వృద్ధాశ్రమం లో 78 వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసి జెండాను ఆవిష్కరించిన బండకింది ప్రసాద్ గౌడ్. ఈ సందర్భంగా ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ, ఎవరూ లేని అనాథలను ఆదుకుంటూ, మంచి మనసుతో వృద్ధులకు అనాథలకు అండగా ఉంటూ, వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తున్న బాల్ రెడ్డి మరెందరికో ఆపద్బాంధవునిగా ఉంటూ ఎవరూ లేని అనాథ పేదలను ఆదుకోవాలని, అతను చేసే సేవలు కృషి అమోఘమని కొనియాడారు. కార్యక్రమం లో నాయకులు కృష్ణ గౌడ్, బోయిన్ పల్లి నర్సింహ, కదం రాహుల్, వెంకటాచారి, ఓల్డేజ్ హోమ్‌లోని వృద్ధులు, హోమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థుల సమక్షంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**జ్యోతి నగర్ ఆగస్టు 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ పుట్టినరోజు సందర్భంగా ఎన్టీపీసీ పట్టణంలోని కరాటే మాస్టర్ సురేష్ , పి.ఆర్.ఓ మొహమ్మద్ అశ్రాఫ్ ఖాన్ ఆధ్వర్యంలో అన్నపూర్ణ కాలనీ లోని దుర్గయ్య పల్లి ప్రభుత్వ పాఠశాలలో కరాటే పిల్లల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు కా.ర్యక్రమాన్ని ఉద్దేశించి మాస్టర్ సురేష్ మాట్లాడుతూ నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం తపిస్తూ ప్రజల అభివృద్ధి కోసం పాటుపడుతున్న గౌరవ ఎమ్మెల్యే లిమక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ కు ఆ దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి మరెన్నో అత్యున్నత పదవులు అధిరోహించేలా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్ర్యమంలో కరాటే క్లాస్ స్టూడెంట్స్, మరియు కరాటే వృందం తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి దంత వైద్యశాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఆగష్టు 15, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ పట్టణంలోని మహాలక్ష్మి దంత వైద్యశాల స్వతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. తమ ఆసుపత్రికి సంబంధించిన కీ' చైన్ల తో పాటు జాతీయ జెండాలను, చాక్లెట్ లను పంచుతూ అందరినీ ఆకట్టుకున్నారు.

## ఎన్టిపిసి బిజెపి ఆధ్వర్యంలో స్వతంత్ర వేడుకలు



**జ్యోతి నగర్ ఆగస్టు 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** బిజెపి ఎన్ టి పిసి రా మగుండం మండల, అధ్యక్షులు మిట్టపెల్లి సతీష్ కుమార్ అధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మేడిపల్లి సెంటర్లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా,రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి ,కందుల సంధ్య రాణి ,మరియు,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, గాండ్ల ధర్మపురి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు,తోట కుమార్,తిరుపతి సత్యనారాయణ,తగురం నాగరాజు, సప్ప నాగరాజు,పల్లికొండ నర్సింగ్,జుల్ల విజయ్,సిలివేరి ఆంజనేయులు,బండి అనిల్,గొర్రె రాజు,మాటేటి సుధాకర్,కంపెల్లి సంపత్,(మరియు)భూత్ అధ్యక్షులు,జనగామ శ్రీనివాస్,పల్లికొండ శ్రీనివాస్,లింగరాజు,ఈదునూరి శ్రీకాంత్, కుమ్మరి నరేష్,కార్యకర్తలు,ఇదునూరి శ్రీకాంత్,ఓర్చు రమేష్,మందపల్లి ప్రశాంత్,మిట్టపల్లి రవికుమార్, మందపల్లి శ్రీకాంత్,పల్లికొండ పరుశురాం,ఎర్రెల్లి రాజేంద్రప్రసాద్,కీసరి సాయి,గుమ్ముల కిషోర్,కుందారపు నరేష్,వినయ్,వ్యాపారస్తులు, తదితరులు,పాల్గొన్నారు.

## అంజనాద్రిలో జెండా వేడుకలు



**అక్షరంన్యూస్:** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని 13 వ వార్డు అంజనాద్రి కాలనీ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించిన వార్డు కౌన్సిలర్ వసుపతి రమేష్ గౌడ్. కార్యక్రమం లో అధ్యక్షులు శ్రీనివాస్ శర్మ, సాయికిరణ్ గౌడ్, మూల మధు గౌడ్, బలరాం మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ జెండాతో భారతమాతలా అలంకరించుకున్న అమ్మాయి

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

## అంగరంగ వైభవంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఆగష్టు 15, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ పట్టణంలో అంగరంగ వైభవంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. పట్టణంలోని మున్సిపల్ కూడలి వద్ద మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు జెండా ఎగరవేయగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ జెండా ఎగురవేశారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్లో సి.ఐ సుబ్బారెడ్డి జండా ఎగరవేయగా, తాశిల్దార్ కార్యాల యంలో తాశిల్దార్ మధుసూదన్ జెండా ఎగరవేశారు.ప్రాథమిక వ్యవసాయ సహకా ర సంఘం కార్యాలయంలో అధ్యక్షులు సినీగిరి శ్రీనివాస్ జండా ఎగరవేశారు. పట్టణంలోని దర్గా నగర్ లో ముస్లిం సమాజ పెద్దలు జెండా ఎగురవేశారు. ఎం.పీ.డీ.వో కార్యాలయం, కోర్టులో సంభందిత అధికారులు జెండా ఎగరవేశారు. పట్టణమంతా మువ్వన్నెల జెండాలతో రెపరెపలాడింది. విద్యార్థులు నృత్యాలతో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఆస్వాదించారు.విద్యార్థులు అలంకరణతో జాతీయ జెండాలతో చేసిన ఊరేగింపు అందరిని ఆకట్టుకుంది.

## ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసా పత్రాలు అందుకున్న వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు



**భద్రాద్రి జిల్లా/ భద్రాచలం/ ఆగస్టు.15/ అక్షరం న్యూస్:** ఆగస్టు.15 స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఐటిడిఎ ఎ జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ లోని వివిధ విభాగాల్లో ఉత్తమ వైద్య ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేస్తూ, ప్రభుత్వం అందిస్తున్న ప్రజారోగ్య కార్యక్రమాలను 100 శాతం పూర్తి చేస్తున్న అధికారులను గుర్తించి వారికి ఉత్తమ ఉద్యోగుల జాబితాలో గుర్తించి వారికి ఐటిడిఎ పిఓ చేతుల మీద ప్రశంసా పత్రాలు అందించడం జరిగింది. ఉత్తమ ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో ఎం.డి.ఫైజ్ మోహిఉద్దీన్ డిప్యూటీ డెమో వైద్య ఆరోగ్య శాఖ, జి.కాంతమ్మ డిప్యూటీ డిఎం.హెచ్.ఓ భద్రాచలం, వి.సావిత్రి ,డాక్టర్ శ్రావణ్ కుమార్ మెడికల్ ఆఫీసర్ మణుగూరు, డా.శ్రీధర్. చర్ల ,నాగ మాధావిలత టిబి వార్డ్ భద్రాచలం ,రాజ్య లక్ష్మీ ,ఎం.ఫరీద్ బేగ్, పావని, రవి, గంగమ్మ, గోపయ్య, మన్నో, అన్నపూర్ణ తదితరులు ఉన్నారు.

## బుర్కా శ్రీరాములు టీచర్ 16వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్న కుటుంబ సభ్యులు

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఆగస్టు 15(అక్షరం న్యూస్):** గంగారం మండలం లోని 15 ఆగష్టు 2008 స్వాతంత్ర్య దినోత్సవము రోజున మా ప్రాణమిత్రుడు బుర్కా శ్రీరాములు ఉపాధ్యాయులు గారు గ్రామం మడగూడెం మండలం గంగారం జిల్లా మహబూబాబాద్ గారు స్వర్గస్తులైనారని తెలుపుటకు చింతించుచున్నాము. (ఆగష్టు 15న వర్ధంతి) కన్నఊరికోసం ఉన్నప్రాంతంకోసం నిత్యం ప్రకృతిమాత బిడ్డలైన గిరిపుత్రుల ఆదివాసి విద్యార్థుల విద్య సేవలను అందిస్తూ... నలుగురికి ఆదర్శంగా నిలిసిన మామిత్రుడు శ్రీ భూర్కా శ్రీరాములు టీచర్ గారి 16వ వర్ధంతి. మా మిత్రుని ఆత్మకు శాంతి చేకూరాలని కోరుచున్నాను ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి సువర్ణపాక సరోజన జగ్గారావు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే కడియం పరామర్శ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఆగష్టు 15:** మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న దొరగొల్ల మల్లేష్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి గురువారం పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారుకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాద్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మారజోడు రాంబాబు. బొల్లం అజయ్ మ ణికంఠ, నామాల బుచ్చయ్య, మహేందర్, మహమ్మద్ షబ్బీర్ మియా, పోకల శ్రీనివాస్, మహ్మద్ గౌస్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ తహాశీల్దారుగా పురం యుగేందర్



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఆగస్టు15:** రఘునాథపల్లి మండల తహసీల్దార్ పురం యుగేందర్ ఉత్తమ తహసిల్దారుగా గురువారం అవార్డు అందుకున్నారు. ఈ మేరకు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జనగామ పరేడ్ గ్రౌండ్ లో జరిగిన వేడుకల్లో రెవెన్యూ విభాగం నుండి ఉత్తమ తహసిల్దార్ గా ప్రభుత్వ చీఫ్ విప్( ఆలేరు ఎమ్మెల్యే) బీర్ల ఐలయ్య చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో యువకుడు మృతి



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 15(అక్షరం న్యూస్):** అనారోగ్యంతో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని ముస్తఫాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముస్తఫా పూర్ గ్రామానికి చెందిన బొక్కల అనిల్ రెడ్డి (35) వ్యవసాయం చేసుకుంటూ జీవించేవాడు. గత సంవత్సర కాలం నుండి లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ పలు ఆసుపత్రుల్లో చికిత్స తీసుకున్నాడు. కాగా గురువారం ఆరోగ్యం క్షమించి, తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఇతని తండ్రి బొక్కల హంస రెడ్డి, కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ, గుండెపోటుతో మృతి చెందాడు. కాగా అనిల్ దేవాదాయ ధర్మాదాయ శాఖలో కారుణ్య నియామకం కింద దరఖాస్తు చేసుకున్నాడు. తండ్రి ఉద్యోగం కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో అనిల్ మృతి పలువురిని కలిచివేసింది.





















**- జాతీయ గీతం ఆలాపణతో మార్మోగిన గూడెం**

**- కన్నులపండువగా ప్రగతి మైదానంలో ఆగస్టు15 వేడుకలు**

**- పంద్రాగస్టు వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఆగస్టు.15 అక్షరం న్యూస్:** ప్రతి సంవత్సరం ఆగస్టు 15 న దేశవ్యాప్తంగా జరుపుకునే పండుగ భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవం. జాతీయ రోజుల జాబితాలో పంద్రాగస్టు కు విపరీతమైన స్థానాన్ని కలిగి ఉంది. ఎందుకంటే ఇది ప్రతి భారతీయుడికి కొత్త ప్రారంభం గురించి గుర్తుచేస్తుంది. 200 సంవత్సరాలకు పైగా బ్రిటిష్ వలసవాదం బారి నుండి విముక్తి పొందడం. 1947 ఆగస్టు 15 న భారతదేశం బ్రిటిష్ వలసవాదం నుండి స్వతంత్రంగా ప్రకటించబడింది మరియు నియంత్రణ పగ్గాలు దేశ నాయకులకు అప్పగించబడ్డాయి. భారతదేశం స్వాతంత్ర్యం పొందడం విధితో ఒక ప్రయత్నం, ఎందుకంటే స్వాతంత్ర్యం కోసం పోరాటం సుదీర్ఘమైనది. అనేక మంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు సాక్ష్యమిచ్చింది, స్వాతంత్ర్య దేశం కోసం వారు తమ ప్రాణాలను అర్పించారు.

? పంద్రాగస్టు సందర్భంగా జిల్లా వ్యాప్తంగా జాతీయ జెండా రెపరేపలాడింది. జాతీయ గీతం ఆలాపణతో గూడెం వీధులన్నీ మార్మోగిపోయాయి. కొత్తగూడెం ప్రగతి మైదానంలో ఏర్పాటు చేసిన పంద్రాగస్టు వేడుకలకు ముఖ్యఅతిథిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ,జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్ ,జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. మంత్రి తుమ్మల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవవందనం స్వీకరించారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం పనిచేస్తుందని కొనియాడారు. అనంతరం వివిధ రంగాల్లో విధుల పట్ల ఉత్తమ ప్రతిభ కనబర్చినవారికి ప్రశంసా పత్రాలు అందజేశారు.





## ఉత్తమ పోలీసుగా అవార్డు అందుకున్న హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు





**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 15 (అక్షరంన్యూస్):** సంవత్సరాలు నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖ తరుపున ఆగస్టు 15 తేదిన ఖమ్మం పట్టణంలో పెరేడ్ గ్రౌండ్లో జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ బానిసత్వాన్ని నుంచి విడుదల అయింది దానికి గుర్తుగా స్వాతంత్రానంతరం భారతదేశంలో ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవంగా జరుపుకుంటాం అదే రోజు హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావుకి అభినందనలు తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు గత ఐదు సంవత్సరాలుగా రూరల్ పోలీస్ స్టేషన్ లో రైటర్ విధులు నిర్వహిస్తున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609